స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 154 :: హైదరాబాద్, మంగళవారము 13 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

విదర్భ ఎస్.ఎస్.సి. బోర్డు పరీక్షలో ఇద్దరు అంధులు ఉత్తీర్ణత

నాగ్పూర్, జూన్ 12: గత మార్చిలో విదర్భ ఎస్.ఎస్.సి. బోర్డు నిర్వహించిన పరీక్షకు హాజరయిన [illegible] గురు అంధ విద్యార్థులలో ఇద్దరు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఒకరు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయితే మరొకరు [illegible] మార్కులు తెచ్చుకున్నారు. రెండవ విద్యార్థిని ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణురాలయ్యారు. పరీక్షల్లో అంధ విద్యార్థులకు వ్రాసే సౌకర్యాలు కల్పించబడింది.

ఆంధ్రా మెట్రిక్ లో విద్యార్థులకు శిక్షణ

(ప్రవేశములు జూన్‌లో ప్రారంభించబడును.)

హైద్రాబాద్ కమర్షియల్ కాలేజి

పోలీస్ క్వార్టర్స్ ఎదుట, వై. ఎమ్, సి. ఎ. రోడ్, నారాయణగూడ, హైదరాబాద్.

1961 లోగా గోవా, తదితర పోర్చుగీస్ లంకల విముక్తి

భారత ప్రభుత్వం గట్టిచర్యల తీసుకోవాలని అభ్యర్థన

బొంబాయి, జూన్ 12

గోవావిముక్తికై భారతప్రభుత్వం తక్షణమే గట్టిచర్య తీసుకోవాలని ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన సభలో అన్ని ప్రధాన రాజకీయపక్షాల నాయకులు కోరారు.

గోవా విముక్తికై ఏర్పరచబడిన జాతీయకమిటి "గోవా వారోత్సవ" సందర్భంగా ఏర్పరచబడిన ఈబహిరంగ సమావేశంలో 1961 అంతంవరకు భారతదేశంలోని పోర్చుగీస్ లంకల మాతృదేశంలో సంలీనం చేయాలని భారతప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానింపబడింది.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు ఎన్. పి. సామంత్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాడు. మరో వక్త ప్రతిపాదించిన ఇంకొక తీర్మానం అంగోలా పై సమితి చేసిన తీర్మానాన్ని పోర్చుగీస్ ప్రభుత్వం పెడచెవిన పెడ్తున్నందున ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని అనుసరించి అన్నిరకాల ఆంక్షల విధించడమేకాక పోర్చుగల్‌కు సమితి సభ్యత్వం లేకుండా చేయాలని దానిని సమితినుండి బహిష్కరించాలని కోరబడినది. ఈ తీర్మానంగూడా సభచే ఆమోదింపబడింది.

భారత దేశంలోని పోర్చుగీస్ వలసల గూర్చి ఆమోదించిన తీర్మానంలో పోర్చుగీస్ సామ్రాజ్య వాదులు నేడు పూర్వంకన్నా ఏకాకిగా ఉన్నారని వీరికి ఇతర సామ్రాజ్య వాదుల మద్దతు లభించడంలేదని పోర్చుగీస్ వలసలలో విముక్తికై పోరాటాలు 1961లో తీవ్రరూపాన్ని దాలుస్తున్నాయని ఈ వలసలందలి ప్రజాస్వామ్య శక్తులకు పోత్సాహాన్ని ఇవ్వాలని పిలుపు ఇవ్వబడినది. పోర్చుగీస్ పరిపాలకులు తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి రాక్షసకృత్యాలకుదిగి వలస ప్రజల నానాహింసలకు గురిచేస్తున్నారని ఈ సమయంలో గోవాలో ప్రతిఘటన ఉద్యమాన్ని ప్రారంభించాలని మన ఓరిమిసహన భావానికి అంతం చెప్పాలని కోరబడినది. 1961 అంతంవరకు భారత ప్రభుత్వం ఈ లంకల విముక్తంచేయాలని అభ్యర్థించ బడింది.

న్యూఢిల్లీ అమెరికా రాయబారకార్యాలయం

అమెరికన్ వాస్తు శిల్పసంస్థ బహుమానం

వాషింగ్‌టన్, జూన్ 12

సంప్రదింపుల నిమిత్తం ప్రస్తుతం వాషింగ్‌టన్‌లో ఉన్న భారతదేశంలోని అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రైత్ న్యూఢిల్లీలోని నూతన రాయబార కార్యాలయ భవన ప్రాంగణంలో అలంకరించేటందుకు ఒక ఫలకాన్ని వెంట తీసుకు వస్తున్నారు.

"గొప్ప వాస్తుశిల్పకళాఖండంగా" న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయ భవనానికి అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ 1961 బహుమానంఇవ్వబడిందిఅదే ఆఫలకం.

పరిసరాలకు అనుగుణంగా ఉండేలాగా ఈ భవనాన్ని రూపొందించానని పత్రికల వారికి శ్రీ స్టోన్ తెలియజేశారు. ఏర్-కండిషనింగ్, యాంత్రిక పరికరాలు తప్ప తక్కిన పరికరాలన్నీ ఇండియాలోనే తయారు చేయబడినవన్నారు. భవనం బేస్‌మెంటుకు భారత దేశపు పాలరాతిని ఉపయోగించానని, ప్లాట్‌ఫారమ్‌కు గంగానది గులకరాళ్లను వాడామని, ఆయన చెప్పారు.

ఇక్కడి నేషనల్ జులాజికల్ పార్కు వారు బహుకరించిన ఆరు పెద్ద తరహా కెనేడియన్ బాతులను భారతదేశానికి పంపుతున్నట్లు కూడా శ్రీ గాల్‌బ్రైత్ గురువారంనాడు ప్రకటించారు. వాటిలో మూడింటిని రాయబార కార్యాలయ ఆవరణలోని మడుగులో వదులుతారు. తతిమ్మా మూడింటిని ఢిల్లీ జూ (జంతు ప్రదర్శనశాల) కు పంపుతారు. అలాంటి బాతులను భారతదేశానికి పంపటానికిదే తొలిసారి అని రాయబారి అన్నాడు.

ఒరిస్సా ఎన్నికలలో వివిధ పార్టీలకు లభించిన ఓట్లు

కటక్, జూన్ 12

ఒరిస్సా శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల సంక్షిప్త స్వరూపము యీవిధంగా ఉన్నది.

మొత్తం సీట్లు 140. ఓటర్ల సంఖ్య 8:52940.

	పోటీచేసిన స్థానాలు	గెలచినస్థానాలు	ఓట్లు
కాంగ్రెస్	138	82	1265829
గణతంత్ర పరిషత్	119	37	644295
ప్రజాసోషలిస్టుపార్టీ	46	10	384323
ఏపార్టీకి చెందనివారు	95	7	443656
కమ్యూనిస్టుపార్టీ	35	4	233921
చెల్లని ఓట్లు			191437

(1) ఏపార్టీకి చెందని అభ్యర్థులలో 20 మంది జార్‌ఖండ్ పార్టీ నామినీలను 14 గురు స్వతంత్రపార్టీ నామినీలు 8 మందిలోహియా సోషలిస్టులు కలుపుకొని 188 మంది.

(2) ఏపార్టీకి చెందని అభ్యర్థులందు గెలచినవారిలో లోహియా పార్టీ సోషలిస్టు ఒకరు స్వతంత్రపార్టీ అభ్యర్థి ఒకరు కలరు.

ముస్లిం సంస్థల్లోకి కమ్యూనిస్టుల ప్రవేశం

మధ[redacted]జనసంఘాధ్యక్షుని హెచ్చరిక

ఉజ్జయిని, జూన్ 12

ఢిల్లీలో జరిగిన భారత ముస్లిం సమ్మేళనాన్ని గురించి మధ్యప్రదేశ్ జనసంఘ అధ్యక్షుడు శ్రీ గిరిరాజ కిశోర్ కపూర్ వ్యాఖ్యానిస్తూ ఇటువంటి కార్యక్రమాలు సహించరానివనీ భారీయెత్తున కల్లోలాలకు దారి తీస్తాయనీ అన్నారు. ముస్లిముల్లో కమ్యూనిస్టులు క్రమంగా చేరుతున్నారనీ వారికి దేవుడనే వాడు లేడు గనుక వారి విషయమై ముస్లిములు జాగ్రత్త వహించాలనీ కూడా ఆయన అన్నారు.

గతరాత్రి ఆయన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు పరిపాలన టోటలిటేరియన్ ధోరణికి పాలవుతున్నదనీ దీన్ని నిరోధించగల బలమైన రాజకీయ పక్షం అవసరమనీ అన్నారు.

1500 సంవత్సరాల ముస్లిము పరిపాలనవల్లగాని, 150 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలనవల్లగాని జరుగనంతకీడు భారతసంస్కృతికి 13 సంవత్సరాల కాంగ్రెసుపాలనవల్ల జరిగిందని ఆయన ఆరోపించారు.

జూరిచ్‌లో లావోస్ నాయకత్రయ సమావేశం

జెనీవా, జూన్ 12

లావోస్ త్రైపాక్షిక నాయకులు త్వరలో జూరిచ్‌లో సమావేశము కాగలరని యిక్కడి అధికార వర్గాల ద్వారా గతరాత్రి తెలియవచ్చింది.

మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు విషయం చర్చించుకోవడం యీసమావేశపు ముఖ్యాంశాలలో ఒకటిఅని అనుకుంటున్నారు.

ఈ జూరిచ్ సమావేశంలో ప్రిన్స్ బోన్ (వియంటైన్ ప్రభుత్వప్రధాని) ప్రిన్స్‌సౌవన్న ఫౌమా (తటస్థ వాదమాజీ ప్రధాని), ప్రిన్స్ పాథన్న వాంగ్ (పాథెట్ లావోనాయకుడు) పాల్గొంటారట.

ఆంధ్ర పి.ఎస్.పి. కన్వెన్షన్

విజయవాడ, జూన్ 12

గుల్జారీ కమిషన్‌ను నియమించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించనందుకు ఇక్కడ రెండు రోజుల పాటు జరిగిన ఆంధ్ర ప్రజా సోషలిస్టు పార్టీ కన్వెన్షన్‌లో విచారాన్ని వ్యక్తంచేస్తూ ఒక తీర్మానం చేయబడినది.

సిమెంట్‌లో పడుపు గృహాలు

మూడు మాసాలలో పూర్తిగా మూతపడాలని ఉత్తర్వు

సిమెంట్, జూన్ 12

సిమెంట్ రాజధానీ నగరములో పడుపు వృత్తిని రూపుమాపుటకు సిమెంట్ నగర అధికారులు మేయర్ మేజర్ జనరల్ యున్ టాయి ఇల్ నాయకత్వాన నిన్న నూతన ఉత్తర్వుల నమలు పరచుట ప్రారంభించారు.

నగరంలో నున్న బాదాపు 50 వేల సానులను కిరాయలిచ్చి వారి స్వస్థానాలకు లేక వృత్తి విద్యా కేంద్రాలకు పంపుటకు ఆదేశాలివ్వబడినవి.

అధికార రీత్యా 1947లోనే పడుపు వృత్తి నిరోధానికి చర్య తీసుకోబడింది. అయినా యీ వ్యాపారము అలాగే సాగుచున్నది.

ప్రస్తుతం జారీచేయబడ్డ ఉత్తర్వు ప్రకారం పడుపు గృహాల యజమానులు పడుపు కత్తెలతో కుదుర్చుకున్న ఒడంబడికలన్నీ చెల్లవు. అన్ని గృహాలు 3 మాసాలలో మూసివేయాలి. లేకున్న కఠినశిక్షలు విధించబడతాయి.

మున్సిపల్ వర్కర్ల సమ్మె

సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలందు

హైద్రాబాద్, జూన్ 13

సికింద్రాబాద్ పరిసరాలలోగల అల్వాల, లోతుకుంట, బొలారమ్, మియాపురం, బోవన్‌పల్లి ఇతరస్థలాలలోని మున్సిపల్ వర్కర్లు నేటినుండి కాల నిర్ణయం లేకుండా సమ్మెను ప్రారంభించారు. వీరు పే కమిటి సిఫారసుల అమలు పరచాలని ఇతర మున్సిపాలిటీలలోవలె తమకు చివర్లు బకెటులు ఇనుప బొచ్చెల సరఫరా చేయాలని కోరుతున్నారు. క్రితం మూడు నెలలనుండి వాళ్ళు వేతనపు సమ్మెనుజరిపినా ఫలితంలేకపోయినది.

నిలిపి వేయబడిన ఫలితాలు

నిజామాబాదు విద్యార్థుల ఆందోళన

నిజామాబాదు, జూన్ 12 (మా వి)

నిజామాబాదు కేంద్రానికి చెందిన 52 మంది హెచ్, ఎస్. సి. మల్టీ పర్పస్ విద్యార్థుల ఫలితాలు నిలిపి వేయబడినవి.

అవి ఇంతవరకూ ప్రకటింపబడక పోవడము వల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ కాలేజీల్లో చేరేందుకు గడువు 15 వరకే ఉన్నది.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 12

అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు అంతరాతీయ ఫిలిం ఉత్సవం ఢిల్లీలో జరుగుతుంది. దీనిని అనుసరించి కలకత్తా మద్రాసు బొంబాయిలలో ఫిలింవారోత్సవాలు జరుగుతవి.

బొగ్గుపై త్వరలోనే సెస్సు పన్ను

గనులు ఇంధన శాఖమంత్రి స్వర్ణసింగ్ వెల్లడి

చండీఘర్, జూన్ 12

టన్నుకు ఒక రూపాయి చొప్పున బొగ్గుపై సెస్సువిధించబడగలదని కేంద్ర గనులు ఇంధన శాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఇక్కడ తెలిపారు.

వెలకు బాదాపు 50లక్షల టన్నుల బొగ్గు మనదేశములో ఉత్పత్తి అవుతున్నదని కేంద్రప్రభుత్వం బొగ్గుపై సెస్సు పన్ను విధించ సంకల్పించడానికిగల కారణం దేశపు వివిధ భాగాలకు బొగ్గును తీవ్రగతిన సరఫరాచేసి ఆయా ప్రాంతాలలో బొగ్గుకొరత నివారించడానికిఅదనపు చర్యల తీసుకోవలసి వస్తుండటమేనని శ్రీస్వర్ణ సింగ్ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు. బొగ్గు సముద్ర మార్గాననుగాని రైల్వేలద్వారానుమనదేశములోని వివిధ ప్రాంతాలకు అందించబడుతున్నదన్నారు.

బొగ్గు గనుల ప్రాంతాలనుండి పంజాబ్ గుజరాత్ దూరప్రదేశాలకు బొగ్గును చేరవేయడానికి వసూలు చేయబడే ఫ్రైట్ చార్జీకన్నా రైల్వేకు ఎక్కువే ఖర్చు అవుతున్నదన్నారు.

జనపనార నరుకులకు నష్టం

న్యూఢిల్లీ, జూన్ 12

జనపనార నరుకులకు సూక్ష్మక్రిములవల్ల నష్టం కలుగుతూందేమో నిర్ణయించి, ఆ నష్టాన్ని అంచనా వేయడానికి భారత ప్రమాణీకరణ సంస్థ రెండు ముసాయిదా ప్రమాణాలను రూపొందించింది.

వీటినిగురించి అభిప్రాయాలు తెలుసుకునేందుకు గాను యీ విషయంలో ఆసక్తిగల వ్యక్తులకూ, సంస్థలకూ ఈ ముసాయిదా ప్రమాణాల వివరాలను త్వరలోనే పంపిస్తారు. ఆ తరువాత ప్రమాణాలను నికరపరుస్తారు.

న్యూఢిల్లీలోని భారత ప్రమాణీకరణ సంస్థ కార్యాలయానికిగాని, బొంబాయి, కలకత్తా, మద్రాసులలోని యీసంస్థ కార్యాలయాలకు గానీ వ్రాసి యీముసాయిదా ప్రమాణాల ప్రతులను ఉచితంగా పొందవచ్చును.

కృష్ణాక్యాచ్‌మెంట్ ప్రాంతంలో నీరు

కోయ్యాప్రాజెక్టుకు మళ్లించబడుతున్నదని శ్రీ వావిలాల

హైద్రాబాద్, జూన్ 12

కృష్ణాక్యాచ్‌మెంట్ ప్రాంతంలో నీటిని నిరోధించి కోయనా ఎలక్ట్రిక్ ప్రాజెక్టు రిజర్వాయర్‌కు ఆ నీటిని మళ్ళించుటకు మహారాష్ట్ర ప్రభుత్వంఅప్పుడేతగువర్పాట్లు చేస్తున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(ఎం.ఎల్.ఏ) తెలుపుతున్నారు.

"కాంగ్రెసు సజీవంగానే ఉంది"

కలకత్తా, జూన్ 12

ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలో వెల్లడయిన ఫలితాల ప్రకారము కాంగ్రెసు ఇప్పటికీ సజీవముగానే ఉన్నదన్న సత్యము వెల్లడైందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ డా॥ బి. సి. రాయ్ వ్యాఖ్యానించారు.

ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు యువ అధ్యక్షుడు శ్రీ విజయానంద పట్నాయక్‌కు యిది వ్యక్తిగత విజయమని కూడా ఆయన అన్నారు. ఒరిస్సా ఎన్నికల ఫలితాలు అనుకున్నంత కన్న ఎంతో మెరుగ్గా ఉన్నాయని డా॥ రాయ్ పేర్కొన్నారు.

ఒరిస్సా రాష్ట్రంలో ఐదునదుల పొంగులు

అధికవర్షాల మూలముగా వరదలు ఏర్పడే ప్రమాదం

కటక్, జూన్ 12

క్యాచ్‌మెంట్ ప్రాంతంలో భారీ వర్షాలు పడటంవల్ల ఒరిస్సాలోని ఐదు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ఐదు నదుల్లో మహానది గూడా కలదు.

మహానదికి నీరు వచ్చే ఎగువ ప్రాంతం రాయ్‌పూర్ వద్ద గడచిన మూడురోజుల్లో 229 మిల్లిమీటర్ల వర్షం కురిసింది. వచ్చే 72 గంటల్లో నదిదిగువ భాగంలో వరదలు రానున్న ప్రమాదం ఏర్పడినది.

హీరాకుడ్ డామ్ అధికారులు నేటి ఉదయం డాము తలుపుల తెరచారు. ఇందువల్ల లక్ష క్యూసెక్కుల నీరు వదలబడగలదు ఈ విధంగా మహానదిలో వచ్చే నీరువల్ల నది నీటిమట్టం పెరగకుండా కొంత జాగ్రత వహించినటుల అవుతుంది. గడచిన రెండు రోజుల్లో బ్రహ్మణి వైతరణి నదుల క్యాచ్‌మెంట్ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కటక్ బాలాసోర్ లవద్ద ఈ నదుల నీటిమట్టం పెరుగ గలదు.

ఉత్తర బాలాసోర్ జిల్లాలోని సువర్ణరేఖ నీటిమట్టం తీవ్రగతిన పెరుగుతున్నది. ఉత్తర ఒరిస్సాలోగల దాంతానది వరదల కారణంగా సంబల్‌పూర్, బోలంగిర్, బార్‌గర్ మధ్య బస్సు-సర్వీసులకు అంతరాయం కలిగింది.

ఒరిస్సాలో నూత్న మంత్రివర్గ నిర్మాణ సన్నాహాలు

16 వ తేదీన ఒరిస్సాకాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 12

పార్టీ నాయకుని ఎన్నికకై ఈ నెల 16 న కటక్‌లో జరిగే ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్ అలి హాజరు కాగలడని భావింప బడుతున్నది.

ఒరిస్సాలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో అక్కడి కాంగ్రెసు పార్టికి నాయకత్వం వహించిన విజయానంద పట్నాయక్ ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నుకోబడగలడని కాంగ్రెసు హైకమాండ్ సన్నిహిత వర్గాలు భావిస్తున్నాయి. నాయకునిగా ఎన్నికయిన తర్వాత పట్నాయక్ వచ్చేవారం రెండవ భాగంలో ఢిల్లీకివచ్చి ఒరిస్సాలో నూతనమంత్రి మండలి నిర్మాణాన్ని గూర్చి కాంగ్రెసు అగ్రనాయకులతో సంప్రదిస్తాడు అప్పటివరకు ప్రధాని నెహ్రూ కులూలోయనుండి కాంగ్రెసు అధ్యక్షులు సంజీవరెడ్డి ఆంధ్ర పర్యటననుండి రాజధాని నగరానికి రాగలరు. శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీకి యీనెల 21న రానున్నారు.

సిల్చార్ కాల్పులు అక్రమం

అనధికార సంఘం నివేదిక

కలకత్తా, జూన్ 12

సిల్చార్‌లో ఈ మధ్య జరిగిన పోలీస్ కాల్పులు అనవసరము అన్యాయమైనవని కాచార్ జిల్లాలో యీ మధ్య జరిగిన సంఘటనల విచారించిన అనధికార కమిషన్ తన రిపోర్టులో పేర్కొన్నది. పోలీసులు నిరాయుధులైనవారిని కొట్టారని కాల్పుల జరిపారని ప్రజల అభిప్రాయం హింసించారని ఇందులో తెలుపబడింది.

ఈ కమిషన్ చైర్‌మెన్ ఎన్. సి. చటర్జీ సభ్యులు సిద్ధార్థశంకర్ రాయ్ ఎం. ఎల్. ఏ అజిత్‌దత్, స్నేహాంశు ఆచార్య ఎమ్. ఎల్. సి. వీరు కలకత్తా హైకోర్టులాయర్లు.

ఢిల్లీకి స్వల్ప భూకంపపు తాకిడి

న్యూఢిల్లీ, జూన్ 12

ఢిల్లీకి 65 మైళ్ళ దూరం కేంద్రంగా స్వల్ప భూకంపపు తాకిడి నేటి మధ్యాహ్నం 3-52 నిముషాలకు ఢిల్లీ మెటీరియలాజికల్ ఆఫీసులో రికార్డు చేయబడినది. ఢిల్లీలోని కొందరు ప్రజలు ఈ తాకిడిని గ్రహించినటుల తెలిపారు.

ఒరిస్సా ఆఖరిఫలితం కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

మొత్తంమీద కాంగ్రెసుకు 82 స్థానాలు

కటక్, జూన్ 12

ఒరిస్సా మధ్యంతర ఎన్నికల్లో వెలువడవలసిఉన్న ఒకేఒక ఫలితమూ యీవేళ కమ్యూనిస్టునకు విజయాన్ని సాధించి పెట్టింది.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామచంద్రరావు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రఘునాథరేవైరోట్ల మెజార్టితో విజయము పొందారు. మూడో పోటీదారు గణతంత్రి పరిషత్తు అభ్యర్థి డిపాజిట్ పోగొట్టుకున్నారు.

ఇది రాన్‌పూర్ నియోజక వర్గపు ఫలితము. ఈ స్థానము గతరి సంవత్సరాలుగాకాంగ్రెసుఅధీనములోనేఉంది

ఒరిస్సా ఫలితాలు ప్రారంభమైనప్పుడువెల్వడిన తొలి ఫలితము గణతంత్రిపరిషత్తుకు దక్కిన విషయము పాఠకు లరిగినదే.

కాగా ఒరిస్సా మధ్యంతర ఎన్నికలఅనంతరము పార్టీల బలాబలాలు ఇవి:

మొత్తము అసెంబ్లీ స్థానాలు: 140
కాంగ్రెసు: 82
గణతంత్రి పరిషత్తు: 37
ప్రజాసోషలిస్టు పార్టీ: 10
కమ్యూనిస్టులు: 4
స్వతంత్రులు: 7

స్వతంత్రులలో ఒకరు లోహియా సోషలిస్టు, మరొకరు స్వతంత్రి పార్టీ అభ్యర్థికూడా ఉన్నారు.

14 రాజ్యాల సమావేశం

జెనీవా, జూన్ 12

లావోస్‌పై 14 రాజ్యాల సమావేశం ఇక్కడ నేడు ప్రారంభమైనది. లావోసులో యుద్ధవిరమణ ఉల్లంఘన జరిగిన కారణంగా వారంరోజులపాటు ఈ సమావేశం జరుగలేదు.

1965కు ఇండియాలో కోటి నిరుద్యోగులు

జెనీవా, జూన్ 12

మూడవ ప్రణాళికాంతం వరకు అనగా 1965 ఆఖరు వరకు భారతదేశంలో ఒకకోటి నిరుద్యోగులు ఉండగలరు. నలుబది ఐదవ అంతర్జాతీయ కార్మిక మహాసభకు వచ్చిన భారత ప్రతినిధులలో ఒకరు తెలిపారు.

ఈ ప్రతినిధి బాబు భాయ్ చినాయి ఉద్యోగుల డెలిగేట్. భారతదేశంలో విపరీతంగా పెరుగుతున్న జనాభాదృష్ట్యా అక్కడి కార్మికసమస్యల పరిశీలించానని వీరు కోరారు.

పాకిస్తానీ దొంగ వ్యాపారస్తులపై కాల్పులు

భారత భూభాగంలో ప్రవేశింపదలవగా

అమృతసర్, జూన్ 12

రోరన్‌వాలా ప్రాంతంవద్ద సరిహద్దు దాటి భారత భూభాగమందు ప్రవేశించిన పాకిస్తానీయులపై భారత సరిహద్దు పోలీసు కాల్పుల జరిపినది. ఇరువర్గాలకు నేటి ఉదయం గంటపేపు జరిగిన మర్షణలో ఏ పక్షంవారు మరణించలేదు.

ఈ దొంగ వ్యాపారస్తులు రు. 9 వేల విలువగల సామగ్రిని వదలివేసి పారిపోయారు.

భారతయూనియన్‌లో దాద్రా నాగర్ హవేలీల లీనీకరణ

నాగర్ హవేలి, జూన్ 12

భారతప్రభుత్వం సమంజసమని భావించిన రీతిలో దాద్రా నాగర్ హవేలీప్రాంతాల భారత యూనియన్‌లో కలుపుకోవాలని వీని పంచాయత్‌కమటి తొలిసమావేశంలో కోరబడినది.

పక్షంరోజులక్రితం ఎన్నికయిన ఈ పంచాయత్ ఈ పూర్వ పోర్చుగీస్ లంకలో వివిధరంగాలలో త్వరితగతిన అభివృద్ధిని పూరించుకోవడానికి భారత యూనియన్‌లో లీనమవడం అవసరమని ఒక తీర్మానంలో పేర్కొన్నది.

బస్సు ప్రమాదంలో ఆరుగురి మృతి

ఋషికేశ్, జూన్ 12

ప్రయాణికుల తీసుకొని వెళ్ళుతున్న ఒకబస్సు చంబటో తెహ్రీవద్ద ఒక కుండంలో పడిపోయి నందువల్ల ఆరుగురు మరణించారు. 29 మందికి గాయాలు తగిలాయి.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు,	జూన్ 12
ప్రారంభం	33-39
ముగింపు	33-25

శ్రీ పట్నాయక్‌కు డా॥ మేల్‌కోటే అభినందనలు

హైద్రాబాద్, జూన్ 12

ఒరిస్సా మధ్యంతర ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల సెలక్షన్‌కై వేయబడిన కమిటీలో ఒక పరిశీలకునిగా పనిచేసిన డా॥ జి.ఎస్. మేల్‌కోటే కాంగ్రెస్‌పార్టీ ఆరాష్ట్రంలో ఘనవిజయాన్ని సంపాదించినందుకు ఉత్కళ పి.సి.సి. అధ్యక్షులు విజయానంద్ పట్నాయక్‌ను అభినందిస్తూ ఒక సందేశాన్ని పంపారు.

లావోస్ సమావేశం పునః ప్రారంభం

మంగళవారం జరుగగలదని దౌత్యవర్గాల ఆశాభావం

జెనీవా, జూన్ 12

లావోస్ సమావేశమును పునః ప్రారంభించుటకు ఇరువురు సహ అధ్యక్షులు లార్డ్ హోం- ఆండ్రీగ్రోమికోల మధ్య ఒడంబడిక కుదురవచ్చని గత రాత్రి యిచట దౌత్యవర్గాలు భావించినవి.

ఎట్టి సందర్భములోనైనా సమావేశం మంగళవారం జరుగుతుందని ఈ వర్గాలు తలంచినవి. యుద్ధవిరమణను నిక్కచ్చిగా అమలుపరచు అవసరముందను విషయమే ఒడంబడికకు అంతరాయంగా యుందట.

జెనీవా సమావేశానికి బోనోం సమ్మతి

గ్రాస్సెఫెంక్ రిలియెరా, జూన్ 12

జెనీవాలో యువరాజు సౌవన్నా ఫూమా, యువరాజు సౌఫాన్ నౌవాంగ్ లను కలియుటకు యువరాజు బోనోం నిన్న అంగీకరించాడు. లావోసులో శాంతిని నెలకొల్పునిమిత్తం ముగ్గురు యువరాజులు జెనీవాలో సమావేశమై చర్చలు జరుపాలని యువరాజు సోరోడోం సిహానౌక్ చేసిన ప్రతిపాదనకు బోనోం మొదట వ్యతిరేకత తెలిపారు.

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో కలిసిన తర్వాత సోరోడోంసిహానౌక్ విలేఖరులసమావేశంలో మాట్లాడుచు పై ప్రకటన చేశారు. కృష్ణమీనన్‌తో సంభాషణలు జరుపునపుడు ఫోన్ ద్వారా బోనోంతో సంప్రదించి అంగీకారం పొందినట్లు సోరోడోం తెలిపారు.

వెనుకబడినతన మార్థిక స్థాయినిబట్టి యుండాలి

కుల, వర్గాల ప్రాతిపదికపై కాదని శ్రీ నిజలింగప్ప అభిప్రాయం

బెంగ్లూరు, జూన్ 12

మైసూర్ రాష్ట్రంలో తోట భూముల గరిష్ఠ పరిమితిని నిర్ణయించుటకు మైసూరు పి. సి. సి అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న తన వ్యతిరేకతను తెలిపారు.

భూమి పై ఒత్తిడియున్నచోట గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలి. తోట భూములపై ఒత్తిడి లేనందున అట్టిదన వర్తరాదని ఆయన విలేఖరులతో అన్నారు.

మైసూరులో వైద్య పాఠశాలలను స్థాపించు ప్రతిపాదనకు కూడ ఆయన వ్యతిరేకత కనబరచారు. వైద్య విద్య ఉన్నత స్థాయిలో ఉండాలని, గ్రామ ప్రాంతాలైనా, పట్టణాలైనా నేర్పుగల వైద్యుల నదుపాయం కలిగి యుండాలని ఆయన అభిప్రాయపడ్డాడు.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిటి నివేదికను ప్రస్తావించి కుల, వర్గాల ప్రాతిపదికపై గాక ఆర్థిక స్థాయినిబట్టి వెనుకబడినతనం నిర్ణయించాలని లెజిస్లేచర్ పార్టీ కాంగ్రెసు సభ్యులు యీ మధ్య సమావేశమైనపుడు అభిప్రాయం వెలిబుచ్చినందుకు శ్రీ నిజలింగప్ప సంతోషం వెలిబుచ్చారు.

కొంతమంది పురోగమించిన వర్గాలకు చెందినవారు కూలీలుగా పనిచేస్తూ నికృష్ట జీవితాలను గడుపు నిదర్శనాలెన్నో యున్నాయని, కనుక వర్గ ప్రాతిపదికపై వెనుకబడినవారు, పురోగతినందినవారు అని నిర్ణయించుట పొరపాటని ఆయన చెప్పారు.

విదర్భలో ప్రయివేటు పాఠశాలల దుస్థితి

పెక్కు పాఠశాలలలో ఉపాధ్యాయులకు సక్రమముగా వేతనాలు లేవట

నాగపూరు, జూన్ 12

విదర్భలో ప్రయివేటు పాఠశాలల ఆర్థిక పరిస్థితులు విషమించినవని, అందువల్ల పెక్కు పాఠశాలలు ఉపాధ్యాయులకు వేతనాలివ్వలేకపోతున్నాయనీ నిన్న ఇచట ప్రభుత్వేతర సెకండరీపాఠశాలల నిర్వాహకవర్గాల సంఘ కార్యదర్శి శ్రీ కె. బి. కుర్వే అన్నారు.

పాఠశాలల ఆర్థిక స్తోమతకు సరియైన వీలు కల్పించకుండా 1959 నవంబర్ 1 నుండి ఉపాధ్యాయుల వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న చర్యే యీ విషమ పరిస్థితికి కారణమని ఆయన అన్నారు.

ప్రపంచ లైట్ హెవీ వెయిట్ టైటిల్

న్యూయార్కు, జూన్ 12

అర్జీయూర్ గతరాత్రి ఇటలీ దేశానికి చెందిన గిలియోరినాల్డిని ఓడించి ప్రపంచ లైట్ హెవీవెయిట్ టైటిల్‌ను నిలుపుకున్నారు.

గోలకొండపత్రిక నం: అరుణ తేజ సం॥ అమావాస్య ఉ. 10-46 మృగశిర రా. 2-15 ఉ. వ. 9-38 మే: 8-19 వరకు (శాలివాహన శకము: 23-3-1883) 13-6-1961 మంగళవారము

"దెందము నకింద్రియములకు, నొందగ రాకున్న లేక యున్నే తత్త్వం బెందు నపర భాగంబునఁ, బొందవు చూడ్కులది లేక పోవునె సుమతీ.

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

13 జూన్ 1961

మంగళవారము

ఒరిస్సా యెన్నికలలో కాంగ్రెస్ విజయము

ఒరిస్సా యెన్నికల ఫలితాలు ప్రకటితమైనవి; కాంగ్రెసుకు యీ ఎన్నికలలో విజయము లభించినది. ఒరిస్సాలో కాంగ్రెస్ మంత్రి వర్గము నిశ్చయముగా యేర్పడగలదు. ఇది సంతోషకరమైన సంగతి. కాంగ్రెస్ ఓడిపోవునని ఆశించినవారికి తీవ్రమైన ఆశాభంగము కలిగినది; ప్రజలు సరియైన నిర్ణయము గావించి, కాంగ్రెసును బలపరచినారు. ఇందుకు ఒరిస్సా ప్రజలు సర్వవిధాల అభినందనీయులైయున్నారు.

ఈ యెన్నికల ఫలితాలను పరిశీలించినప్పుడు రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ తరువాత యెక్కువ బలమును సంపాదించినది గణతంత్రపరిషత్తు అని వెల్లడియగుచున్నది. గణతంత్ర పరిషత్తు పూర్వ సంస్థానాధీశ్వరుల కూటమియై యున్నది. ఈసంస్థానాధీశ్వరులు ప్రభుత్వము నుండి భరణములను కూడ పొందుచున్నారు. అయినప్పటికిని ప్రభుత్వము వీరి భరణములను ఆపివేయలేదు; వీరిని యెన్నికలలో పోటీ చేయగూడదని ప్రతిబంధకాలను కల్పించలేదు. కాంగ్రెస్ ప్రతిపక్షాలపట్ల మిక్కిలి చక్కగా ప్రజాస్వామ్యమున కనుగుణముగా వ్యవహరించినది. కాంగ్రెసుకు ప్రజాస్వామిక విధానాలలోగల దృఢమైన విశ్వాసమునకు యిది మరియొక తార్కాణము. పూర్వ సంస్థానాధీశ్వరులు కూడలియైన గణతంత్ర పరిషత్తు అభివృద్ధి నిరోధకమైన సంస్థ. గణతంత్ర పరిషత్తు సామ్యవాద సమాజ స్థాపనకు ప్రతికూలమైన రాజకీయ సంస్థ; తరతరాల నుండి ప్రజల రక్త మాంసములను ఆరగించి, పెంపొందిన సంస్థానాధీశ్వరులకు ప్రాతినిధ్యము వహించు గణతంత్ర పరిషత్తుకు ప్రజాస్వామ్యమునందు అణుమాత్రము విశ్వాసములేదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఇటువంటి రాజకీయ పక్షము అధికారములోనికి వచ్చుట ప్రజల శ్రేయస్సుకు ప్రబల ప్రతిబంధకము. కావుననే ప్రజలు యీ రాజకీయ పక్షమును మొత్తముమీద నిరాకరించినారు. ఈ రాజకీయపక్షము తగినన్ని స్థానాలు సంపాదించినమాట వాస్తవమే. కాని యిందుకు కారణము ప్రజలకు దానియందుగల విశ్వాసము మాత్రము కాదు. తరతరాల నుండి అధికారములోనుండినందువలన కొన్ని శక్తులమీద యీ సంస్థానాధీశ్వరులకు యీనాటికిని నిలిచియున్న ప్రాబల్యము వారు తగినన్ని స్థానాలను గెలుచుకొనుటకు ముఖ్యకారణమని చెప్పవచ్చును. ప్రజా సోషలిస్టు పార్టీకి దేశములో తగినంత బలము లేదని యింకొక పర్యాయము ఋజువైనది. కమ్యూనిస్టుల దేశద్రోహకర విధానాలు ప్రజలు చక్కగా గుర్తించినారని ఒరిస్సా యెన్నికలు స్పష్టము జేయుచున్నవి.

ఒరిస్సాలో కాంగ్రెసువారులకు లభించిన యీ అవకాశమును చక్కగా వినియోగించుకొనవలసి యుండును. గడచిన కొన్ని సంవత్సరాలలో ఒరిస్సా రాష్ట్రమునందు కాంగ్రెస్ క్లిష్ట సమస్యలను యెదుర్కొనవలసి వచ్చినది. కాంగ్రెసుకు హానికలిగించునది వారిలోని ముఠాలు, ఐకమత్య రాహిత్యమేయను సత్యము కాంగ్రెస్ వారు లందరికిని తెలిసియే యున్నది. గడచిన సంవత్సరాలలోని అనుభవము వలన గుణపాఠము నేర్చుకొని కాంగ్రెస్ వారు లు ముందడుగు వేయవలసియుండును. ఒరిస్సారాష్ట్రములో సమర్థవంతమైన మంత్రి వర్గమును యేర్పాటు చేయవలసియుండును. ఈకర్తవ్య నిర్వహణలో ముఠాలను, ఐకమత్య రాహిత్యమును, వ్యక్తిగతమైన స్పర్ధలను త్యజించి, రాష్ట్ర శ్రేయస్సునే పరమ లక్ష్యముగా స్వీకరించి, కాంగ్రెస్ వారులు వ్యవహరించవలసి యుండును. ప్రజలు కాంగ్రెస్ సంస్థలో ప్రకటించిన విశ్వాసమునకు అనుగుణముగా, సరియైన మంత్రి వర్గమును ఒరిస్సా రాష్ట్రములో యేర్పాటు చేయుట జరుగగలదని ఆశించుచున్నాము. ఒరిస్సాలో కాంగ్రెస్ సాధించిన విజయము, రాబోవు సాధారణ యెన్నికలలో కాంగ్రెస్‌కు లభించనున్న విజయానికి నాందీ ప్రస్తావనయని చెప్పవచ్చును.

సిక్కింలో నూతన పౌరసత్వ నిబంధనావళి

కలకత్తా, జూన్ 12

రాష్ట్రములోని ప్రజలందరికి లోక్కెలను తీర్చుటకు వీలుగా నూతన పౌరసత్వ నిబంధనలు రూపొందించబడినవని నేడిచట సిక్కిం మహారాజ్ కుమార్ అన్నారు.

ఢిల్లీనుండి ఇచటికి విచ్చేసిన సిక్కిం మహారాజా విలేఖరులతో మాట్లాడుచు నూతన నిబంధనలు ప్రజలకు వరప్రసాదమని వ్యాఖ్యానించారు.

ఇంతకు క్రితము నిబంధనలవలె కాకస్థిరాస్తిలేకున్నా 15 సంవత్సరాల పాటు వరుసగా సిక్కింలో నివసించిన వారికి పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు.

సిక్కిం సైనిక విస్తృతిని గూర్చి మాట్లాడుచు సిక్కిం రక్షణ సైన్యానికి భారత సహాయాన్నిచ్చుటకు నెహ్రూ అంగీకరించారని, ప్రస్తుత ముద్దేశించబడిన గార్డ్సు విస్తృతికి భారతదేశము అధికారులు నాయకత్వము వహిస్తారని మహారాజు అన్నారు.

కామన్వెల్తులో సభ్యత్వం

కావాలని టాంగనీకా కోరిక

లండన్, జూన్ 12

ఈ సంవత్సరాంతాన టాంగనీకాకు స్వాతంత్ర్యం లభించుతుంది. సుస్థిర ప్రపంచ శాంతికీ, స్నేహానికీ తోడ్పడుతున్న కామన్వెల్తులో టాంగనీకా సభ్యత్వం కాంక్షించుతుందని ఆ దేశ ప్రధాన మంత్రి శ్రీ జూలియస్ నైరేరీ దార్ ఎస్‌సలామ్‌లో జూన్ 5వ తేదీన అన్నారు. డిసెంబరు 28 వ తేదీన టాంగనీకాకు స్వాతంత్ర్యం లభించవేయదలసినదిగానూ తద నుగుణమైన చట్టమును రూపొందించవలసినదిగానూ బ్రిటన్నుకోరే ప్రతిపాదనను టాంగనీకా నేషనల్ అసెంబ్లీలో శ్రీ నైరేరీ ప్రవేశపెట్టారు.

లోకల్ లైబ్రరీ అధారిటీల్లో గ్రంథాలయాల ప్రాతినిధ్యం

హైద్రాబాద్, జూన్ 12

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణము గారిట్లు వ్రాస్తున్నారు:

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయముల శాసనము క్రింద త్వరలో యేర్పాటు కానున్న లోకల్ లైబ్రరీ అధారిటీలకు ఆయా జిల్లాల్లోను, హైద్రాబాద్ నగరములోను గల పౌర గ్రంథాలయాలు తమ ప్రతినిధుల నెన్నుకొనవలసిన సమయం దగ్గరపడినది. దీనికి ముందు ఒక్కొక్క జిల్లాలోను, హైద్రాబాద్ నగరములోను గల పౌర గ్రంథాలయాల జాబితాలు సిద్ధము కావలసి యున్నవి. ఈ జాబితాల్లోని పెక్కు గ్రంథాలయాల కార్యనిర్వాహక సంఘములకు సభ్యులు సెక్రటరీగా పర్చడి జిల్లాలలో ఒక్కొక్క రెవిన్యూ డివిజనుకు తమలోనుండి యిద్దరేసి ప్రతినిధులను తమ జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ సభ్యులుగా ఎన్నుకుంటారు

పౌర గ్రంథాలయాలు లేక పబ్లిక్ లైబ్రరీల జాబితాలో లోకల్ లైబ్రరీ అధారిటీలచే స్థాపించబడి నిర్వహింపబడు గ్రంథాలయాలు; ప్రజలకొరకు ప్రభుత్వం స్థాపించి నిర్వహించు గ్రంథాలయాలు; ప్రజలకొరకు స్థానిక సంస్థలు (జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీలు మునిసిపాలిటీలు), సహకార సంఘములు స్థాపించి నిర్వహించు గ్రంథాలయాలు, ప్రభుత్వంనుండిగాని, లోకల్ లైబ్రరీ అధారిటీల గ్రంథాలయనిధుల నుండి గాని, సహాయానికర్హమయినవిగా నిర్ణయింపబడి అట్టి సహాయాన్ని పొందుతున్న గ్రంథాలయాలు చేరుతాయి.

ఇందులో మొదటి రెండు తరగతుల గ్రంథాలయాల వారి యెన్నికలో పాల్గొనుట కవకాశము లేదు. పోతే స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, 1861 వ సం॥ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రిందగాని, హైద్రాబాద్ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టము క్రిందగాని, రిజిష్టరయిన గ్రంథాలయాలు ఈ ఎన్నికలో పాల్గొనుటకు వీలున్నది.

అయితే ముందుగా ఆ యా సంస్థల వారు తమ తమ గ్రంథాలయముల పేర్లను, కార్యవర్గ సభ్యుల పేర్లు, హోదాలు, చిరునామాలను తమ లోకల్ లైబ్రరీ అధారిటీ కార్యదర్శులకు వెంటనే పంపి, పౌర గ్రంథాలయముల జాబితాలో తమ తమ గ్రంథాలయములను చేర్పించుకొనుటవసరము. ఈ విషయమయి గ్రామాలలోను, పట్టణాలలోను పైవర్గమునకు చెందిన గ్రంథాలయాలు శ్రద్ధవహించుటవసరము. లేకున్న తమకు గల అవకాశాన్ని ఈ సంస్థలు కోల్పోవుట తటస్థించును.

"కార్యవర్గ సభ్యులలో అధ్యక్షుడు కార్యదర్శి మున్నగు ఉద్యోగులతో పాటు కార్యవర్గములలోని ఇతర సభ్యుల పేర్లు కూడ వ్రాసిపంపవలెను. స్థానిక సంస్థలలో పంచాయతీలు తమ సభ్యులపేర్లను (అధ్యక్ష, ఉపాధ్యక్షులతో సహా), సహకార సంఘములు తమ డైరెక్టర్ల పేర్లను వ్రాసి పంపవచ్చును. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, మునిసిపాలిటీలు, తమ కార్యవర్గ సభ్యులక్రింద ఎవరెవరి పేర్లనుచేర్పవలెనో ప్రభుత్వంవివరించుటవసరం. దీని విషయమయి గ్రంథాలయాల డైరెక్టరు వెంటనే తగు చర్యతీసుకోగలరని ఆశించుచున్నాను. ఈ కార్యక్రమం పూర్తిగాను, సక్రమముగాను జరుగకుండా ప్రభుత్వంత్వరపడి ఎన్నికలను జరుపబూనిన యెడల గ్రంథాలయాలకు కొత్తచట్టంలో కల్పింపబడిన ప్రాతినిధ్యం వ్యర్థమగునుటలో సందేహమేమియు లేదు".

"ఏడాదిక్రిందట ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల శాసనం అమలులోనికి వచ్చినను, ఈ నడుమనే దీని ననుసరించిన నిబంధనలు రూపొందించ బడినవి. ఈ నిబంధనల ననుసరించి ఎన్నికలు జరుగవలసి యున్నవి. దీనికికావలసిన ఏర్పాట్లు, ముఖ్యముగా పౌరగ్రంథాలయాల జాబితాలను సిద్ధము చేయుట వంటి కార్యములను ఇంతకు ముందే పూర్తిచేసియున్న ఎన్నికల పనిని మరికొంతత్వరగాముగించుటకవకాశముండెడిది" అనిఆయనప్రకటనలోయుంది.

బరోడాసమీపములో నూనెశుద్ధికర్మాగారము

నెలకొల్పుటకు ప్రభుత్వంచే స్థల పరిశీలన

బ్రోడూన్, జూన్ 12

గుజరాత్ రాష్ట్రంలో స్థాపించుటకు ఉద్దేశింపబడిన నూనె శుద్ధికర్మాగారమును బరోడా సమీపంలో నెలకొల్పుటకు అనువైన స్థలాన్ని ప్రభుత్వము పరిశీలించుచున్నదని కేంద్ర గనులు, నూనె మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నిన్నఇచట తెలిపారు. వీలైతే గుజరాత్‌లో ఒకటికన్నా హెచ్చునూనె శుద్ధికర్మాగారాలు స్థాపించబడవచ్చునని ఆయన విలేఖరులకు చెప్పారు.

నేపాల్ పార్లమెంటు పునః సమావేశం

రాజమహలు నుండి యెట్టి ఆదేశాలు జారీకాలేదట

ఖాట్మాండు, జూన్ 12

నేపాల్ పార్లమెంటు పునః సమావేశమునుగూర్చి మొన్న కలకత్తాలో నేపాల్ కన్సులేట్ జనరల్ అధికారి ప్రకటనను గూర్చి మాట్లాడుచూ రాజమహలు అధికారి ఒకరు "ఆ విషయమై మాకేమీ తెలియద"ని చెప్పారు. రాజమహలు నుండి పార్లమెంటు సమావేశానికై యెట్టి ఆదేశాలు యివ్వలేదని ఆయన విలేఖరులకు తెలిపారు. కన్సులేట్ జనరల్ యీ ప్రకటనను యెలా చేయగలిగాడో విచారణ జరుపబడుచున్నదని కూడ అధికారి వెల్లడించాడు.

అంతర్జాతీయ సమస్యల పరిష్కారం

రష్యా కృతనిశ్చయమయి యుందని బ్రెజ్‌నెవ్ ప్రకటన

మాస్కో, జూన్ 12

గత వారాంతమున కెన్నెడీ-కృశ్చేవ్ సమావేశంలో ఉత్పన్నమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారమునకు చేతనయినంతా చేయుటకు రష్యా దీక్ష వహించిందని మొన్న ప్రెసిడెంటు విఆనిడ్ బ్రెజ్‌నెవ్ ప్రకటించారు.

కెన్నెడీ-కృశ్చేవ్ సమావేశం ఆశాజనకమైన సంఘటనయని, యీ మొదటి సమావేశానంతరం అంతర్జాతీయ తీవ్రత కొంత తగ్గి ప్రపంచ సమస్యలుపరిష్కారముకాగలవని భావించబడుచున్నదని ఈ భావనలు నిజమగుటకు రష్యా చేయగలిగిందంతా చేస్తుందని ఆయన అన్నారు.

ఇండోనేషియా ప్రెసిడెంటు సుకర్నోను అభ్యర్థించుటకు క్రెంలిన్‌లో జరిగిన ర్యాలీ సందర్భంగా మాట్లాడుచు బ్రెజ్‌నెవ్ పైవిధంగా చెప్పారు.

అన్నిటికన్నా ముఖ్యమైన సమస్య నిరాయుధీకరణ అని సోవియట్ ప్రెసిడెంట్ యీ సందర్భమున అభిప్రాయపడ్డారు.

తెలంగాణాలో మద్యనిషేధం అమలుపర్చాలి

తూప్రాన్ సభలో సర్వోదయ నాయకుల విజ్ఞప్తి

మెదక్, జూన్ 12

మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామములో యీనెల 7 న జరిగిన ఒక సభలో సర్వోదయ నాయకులు శ్రీ యుతులు సాధు బ్రహ్మాణ్యం, ఉమ్మెత్తల కేశవరావులుచేసిన ప్రసంగాలలో మద్యనిషేధాన్ని తెలంగాణా ప్రాంతంలో అమలుపరచ వలసిన ఆవశ్యకతను గురించి సమగ్రంగా వివరించారు. జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యానజరిగిన యీ సభకు శ్రీ సి. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సాధు సుబ్రహ్మాణ్యంచేసిన ప్రసంగంలో మద్యనిషేధాన్ని వ్యతిరేకించే అభ్యర్థులకు వచ్చే జనరల్ ఎన్నికలో ఓట్లు యివ్వవద్దని గ్రామస్థులకు విజ్ఞప్తిచేశారు. తర్వాత అఖిల భారత తాటిబెల్లం, చక్కెర మహాసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ చుండి జగన్నాథం తాటిగీతను మరో మంచిపనికి వినియోగించుటకై గీతకార్మికులు ప్రయత్నించాలన్నారు ఈ మార్పువల్ల గీత పరిశ్రమలో నిమగ్నులైవుండేవారికి లాభంచేకూరే అవకాశమున్నదని ఆయన చెప్పారు.

తర్వాత మద్యనిషేధ మండలి కార్యదర్శి శ్రీ బి. నిహాచ్. రంగారెడ్డి, స్థానిక పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ ఉపన్యసించారు.

లారీబోల్తాపడి ఒకని మరణం, 4 గురికి గాయాలు

జునాగఢ్, జూన్ 12

కట్టె దూలాలతో కూడిన ఒకలారీ యిచటికి 10 మయిళ్ళ దూరాన రాన్పూర్-వాడల్ మధ్య తలక్రిందులైన ఫలితముగా ఒకరుచనిపోయారు. నలుగురికి తీవ్రమయిన గాయాలుతగిలినవి. డ్రైవర్‌తో సహా గాయపడిన నలుగురు వైద్యాలయంలో చేర్చబడినారు.

అంగోలాకు 2 వేలమంది సాయుధసైనికుల చేరిక

లువాండా, జూన్ 12

లిస్బన్ నుండి ఒక ప్రత్యేక నౌకలో అంగోలాకు 2 వేల మంది సాయుధ సైనికులు పంపబడ్డారు. మరో నౌకలో ఆయుధసామగ్రి త్వరలో రానున్నదట.

ప్రాథమిక చేనేత కార్మిక సంఘాల వాటాధనం

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి పెట్టాలట

బెంగ్లూరు, జూన్ 12

ప్రాథమిక చేనేత కార్మిక సంఘాలను ఆర్థికంగా పటిష్ఠమొనర్చుటకు వాటాధనానికి రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టాలని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ శ్రీ వి. వెంకటప్పయ్య నేడిచట అన్నారు.

రిజర్వు బ్యాంకు, సెంట్రల్ బ్యాంకులు, అపెక్స్ చేనేత కార్మికుల సంఘాల ప్రతినిధులు రిజిస్ట్రార్లు తదితరులు నాల్గురోజుల పాటు సమావేశమై చేసిన సూచనల్లో యిదొక ముఖ్యమైన సూచన అని ఆయన చెప్పారు.

చేనేత సంఘాలకువలెనే పారిశ్రామిక సహకార సంఘాలకు ఆర్థిక సహాయము కొరకు పైలెట్ ప్రాజెక్టులను స్థాపించు అవసరమందని శ్రీ వెంకటప్పయ్య విలేఖరులకు చెప్పారు.

అవసరమైనచోట మగ్గానికివ్వబడు రు. 800 ఋణాన్ని 5 నూర్ల రూపాయల వరకు పెంచుటకు కూడ యీ సమావేశం సూచించింది. సెంట్రల్ బ్యాంకు నిర్వాహక వర్గంలో నేత పారిశ్రామికుల సంఘాలకు ప్రాతినిధ్యముండాలని యీ సమావేశం అభిప్రాయపడింది.

వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

6 గురు భారతీయులు పాల్గొనుచున్న వైనం

లండన్, జూన్ 12

జూన్ 26వ తేదినుంచి ప్రారంభమయ్యే వింబుల్డన్ లాన్ - టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆరుగురు భారతీయులు పాల్గొంటారు. వారి పేర్లు రామనాథన్ కృష్ణన్, జైదీప్ ముఖర్జీ ప్రేమ్‌జిత్‌లాల్, అక్తార్ అలీ, నరేష్ కుమార్, జె. వి. దేవాజీయా.

ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమై 75 సంవత్సరాలవుతున్న సందర్భములో ఈయేటి పోటీలలో పాల్గొనే వారందరికీ ప్రత్యేక బహుమతులు (సిల్వర్ పెన్సిల్) ఇస్తారు.

ఇంగ్లీషు ఛానల్ ఈత పోటీలో ఇద్దరు భారతీయులు: ఈయేడు ఇంగ్లీషు ఛానల్ ఈత పోటీలో ఇద్దరు భారతీయులుకూడా పాల్గొంటారు. వారిపేర్లు శ్రీనితీంద్రనారాయణ్ రే, శ్రీ ఎన్. సి. దత్.

రాష్ట్రంలో మొత్తం 19 పాలిటెక్నిక్‌లు

ఈ యేడు కొత్తగా మూడింటి స్థాపన

హైద్రాబాద్, జూన్ 12

ప్రస్తుతవిద్యాసంవత్సరారంభంనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు బాలికల పాలిటెక్నిక్‌లు, ఒక బాలుర పాలిటెక్నిక్ ఏర్పాటు కావడంతో రాష్ట్రంలో పాలిటెక్నిక్‌ల సంఖ్య 19 కి పెరిగింది.

బాలికల పాలిటెక్నిక్‌లలో ఒకటి ప్రయివేటు యాజమాన్యాన హైద్రాబాద్‌లో, రెండోది ప్రభుత్వ యాజమాన్యాన కాకినాడలో ఏర్పాటవుతున్నాయి. బాలుర పాలిటెక్నిక్ శ్రీకాకుళంలో ఏర్పాటవుతున్నది.

మొత్తం 19 పాలిటెక్నిక్‌లలోను 4 పాలిటెక్నిక్‌లు ప్రయివేటు యాజమాన్యాన నడుస్తున్నాయి. ప్రతి పాలిటెక్నిక్‌కు రు. 15 లక్షలు అవసరం, దీనిలో 60 శాతం ప్రభుత్వము భరిస్తుంది.

ఇవికాక కొత్తగూడెం, గూడూరులలో రెండుమైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు నిర్వహింపబడుతున్నాయి.

కరీంగంజ్‌లో 5 వేల గ్రామస్థుల ప్రదర్శన

కరీంగంజ్, జూన్ 12

ఇచటికి 8 మైళ్ల దూరానగల నీలంబజార్ ప్రాంతంనుండి 5 వేల గ్రామస్థులకుపైగా పాదచారులై యిచటికి వచ్చి బెంగాలీని అస్సాంరాష్ట్ర భాషగా గుర్తించాలని నినాదాలు చేస్తూ వీధులగుండా తిరిగారు. ప్రదర్శకులు అంత్యమున ఒక సమావేశంగా మారారు ఈ సమావేశంలో కొందను నాయకులు భాషా సమస్యను గూర్చి ఉపన్యసించిన తర్వాత గ్రామస్థులు ప్రశాంతంగా విడిపోయారు.

గద్వాలలో వృత్తి మరియు ఆక్ట్రాయి పన్నులు

హైద్రాబాద్, జూన్ 12

జులై 1వ తేదీనుండి గద్వాలమున్సిపల్ పరిధులలో వృత్తిపన్ను విధించబడుతుంది. ఆదేతేదీనుండి ఆక్ట్రాయి పన్నుగూడా వసూలుచేయబడుతుంది.

రెండురోజుల ముస్లిం కన్వెన్షన్ సమాప్తి

పెక్కు తీర్మానాల నామోదించిన వైనం

న్యూఢిల్లీ, జూన్ 12

మత పాడి కత్వాభివృద్ధివల్ల ఉత్పన్నమైన సమస్యలను చర్చించి దాని నిర్మూలనకై మార్గాన్వేషణ చేయుటకు అన్ని మతరహితపార్టీల యొక్కయు, సంస్థలయొక్కయు సంయుక్త సమావేశము నొకటి యేర్పాటు చేయాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను అభ్యర్థిస్తూ భారతీయ ముస్లిం కన్వెన్షన్ నిన్న తీర్మానించింది.

జాతీయసమైక్యతా తీర్మానములో జాతీయ సమైక్యతాసంఘ నివేదికను శీఘ్రముగా అమలు పరచాలని, అవసరమైతే ఆఖిలపక్ష సమావేశము జాతీయసమైక్యతకు దోహదం చేయుటకు ఒక కమిటీని యేర్పాటు చేయవచ్చని పేర్కొనబడింది.

మౌలానా హిఫ్‌జుర్‌రహమాన్‌చే ప్రతిపాదింపబడి, కాశ్మీర్ విద్యామంత్రి శ్రీ గులాం మహమ్మద్ సాదిక్‌చే బలపరచబడిన యీ తీర్మానము రెండు గంటల చర్చానంతరము ఏకగ్రీవముగా ఆమోదింపబడింది.

నిన్న సాయంత్రం స్లీపరీ సమావేశములో ముస్లిం కన్వెన్షన్ పెక్కు తీర్మానాల నామోదించింది

మత, వర్గ కలహాల నిరోధమునకై ఉద్దేశించబడిన తీర్మానములో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వాటి నిరోధానికై తీసుకోవలసిన చర్యలు సూచింపబడినవి.

జాతీయ సమైక్యతా సాధనకు హిందువులు, మహమ్మదీయులు, తదితరులు అనధికార స్థాయిలో సమష్టి ఉద్యమాన్నారంభించాలని కన్వెన్షన్ సూచించింది. సమష్టి స్వచ్ఛంద సేవా సాంఘిక సంస్థలు నెలకొల్పబడాలని, అవి ప్రతి జీవితరంగములో సహనము, సద్భావము, సహకారము నభివృద్ధి చేయుటకు కృషి చేయాలనికూడ ఈ కన్వెన్షన్ సూచించింది.

మహమ్మదీయులు సక్రమముగా ప్రవర్తిస్తూ తమ పరిస్థితులను మెరుగుపరచుకుంటూ అదేసమయాన ఇతర వర్గాలతోకూడి జాతీయైక్యతకు కూడ దోహదము చేయాలని యీ కన్వెన్షన్ అభ్యర్థించింది. అధిక సంఖ్యాక వర్గాలవారు అల్పసంఖ్యాకులవారియెడ సక్రమముగా ప్రవర్తించాలనికూడ కోరుట జరిగింది.

అధిక, అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన మతపాటిక పార్టీలను విమర్శిస్తూ మహమ్మదీయులు మహమ్మదీయేతర సోదరులతో కలిసి మెలిసి యుంటూ దేశక్షేమానికై పాటుబడాలని విజ్ఞప్తి చేయబడింది.

డా॥ అహమద్ తీర్మానమును బలపరుస్తూ మతపాటికత జాతీయ సమస్య అని, దాని నిర్మూలనకు జాతి అంతా కృషి చేయాలని, హిందూ, మహమ్మదీయులు యెవరైనాసరే మతపాటికులైనచో జాతికిమొట్టమొదటి శత్రువులని ప్రకటించాడు. తీర్మానమును వ్యతిరేకించుటకు అవకాశమివ్వనందుటకు జరుపుటకున పూర్వముభోపాల్ ప్రతినిధిసయిదుల్లా ఖాన్ సభాంగణాన్ని విడిచివెళ్ళారు

వర్గకలహాలకు సంబంధించిన తీర్మానములో జబల్‌పూర్, సాగర్ వంటి దుస్సంఘటనలు అందరు దేశభక్తులకు కనువిప్పు కావాలని, అట్టి సంఘటనలు జాతీయ ప్రతిష్ఠకు, ఐక్యతకు భంగకరమైనవని, కనుక దేశభక్తులు వాటిని సహించజాలరని పేర్కొనైనది.

అధికార నిర్వహణలో ప్రతి అల్పసంఖ్యాక వర్గానికి ప్రాతినిధ్యము యుండేలాగు పరిపాలనా యంత్రాంగాన్ని రూపొందించాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను యీకన్వెన్షన్ కోరింది. యెచ్చోట మతకలహాలు చెలరేగునో వాటినాపుటకు బాధ్యులైన అధికారులను తక్షణమే ట్రాన్స్‌ఫర్ చేయాలని, విచారణ జరిపి బాధ్యతారాహిత్యముగా ప్రవర్తించిన వారిని ఉద్యోగమునుండి తొలగించాలని, కలహకారణమైన వర్గానికి సమష్టి అపరాధ శుల్కం విధించాలని తీర్మానించనైనది.

ఫ్రెంచి ప్రభుత్వము అల్జీరియాకు స్వాతంత్ర్యమివ్వాలని, పోర్చుగీసు గోవానుండి తరలిపోవాలని మరో తీర్మానము చేయబడింది.

జిల్లాపరిషత్తులు సమితుల సిబ్బంది గ్యాట్యూటీ నిబంధనలు

హైద్రాబాద్, జూన్ 12

జిల్లా పరిషత్తులలోను పంచాయతీ సమితులలోను నియుక్తులైన అధికారులకు, సిబ్బందికి గ్రాట్యూటీలు మంజూరుచేసే విషయములో రాష్ట్ర

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం, జూన్ 14

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 జయలక్ష్మీసంతానం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం, 1-30 లయ విన్యాసం: త్రిపుటతాళం, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వరె, 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 విజ్ఞానికి ప్రగతి సమీక్ష (హిందీ), 7-30 రేడియో వార్తా వాహిని, 7-40 విరామ సంగీతం, 7-45 పోటీఆటల సమీక్ష (ఉర్దూ), ఎస్. ఎమ్. జిలానీ, 7-55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష, అబ్బురాజుశర్మ, 8-00 వింత ప్రక్రియ నాటిక 8-30 ఆంగ్ల ప్రసంగం, 8-45 ధోందూశాస్త్రి కుష్తాపూర్‌కర్: 9-00 ఆం-వా, 9-15 ఉ.వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-50 హనన్ మహమూద్: 10-00 ధోందూ శాస్త్రి కుష్తాపూర్‌కర్: ఖయాల్ పూరియా, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ: 12-30 హైదరాబాద్ ఎ వరె, 2-00 జయలక్ష్మీ సంతానం, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

సా: 6.30 హైదరాబాద్ ఎ వరె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వరె, 9-15 సంగీత వాటిక గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభోదయం, ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వరె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం, (హైదరాబాద్ నుండి రిలే), 1-30 ఎస్. ఆర్. జానకీరామ్, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 రేడియో వార్తా వాహిని, (హైదరాబాద్ నుండి రిలే) 7-40 లలిత సంగీతం, బి. పట్టాభిరామ శర్మ 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 చదరంగం ప్రసంగం డి. సూర్యనారాయణ రావు, 8-40 విరామసంగీతము, 8-45 సన్నిహితసంగీతం ప్రచారాలు 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతం: బి. పట్టాభిరామ శర్మ, 9-30 ఆంగ్లంలో ప్రసంగాలు, 9-50 ఎస్. ఆర్. జానకీరామ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

—...



వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 12
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	58-00 61-50
గుజ్జులు	62 00 63-50
నెం. 19 నెంబర్లు	58-00 63-00
దొడ్డు బియ్యం	54-50 56-50
గర్కులు	54-00 55-00
నానకరాంలు	60-00 63-00
బంగారుతీగెలు	64-00 65.00
గొట్టెబియ్యం	51-50 53-00
24 నెంబర్లు	64-50 66 50
ఎస్. కె. కె. బియ్యం	63-00 66-00
కొత్తసాంబర్లు	67-00 74-50
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	61-00 62-00
పచ్చకొన్నలు	84-00 95-00
చట్టికొన్నలు	93-00 95-50
తెల్లకొన్నలు	98-00 [illegible]
పసుపు	110-00 114-00
కందులు పెద్దవి	43-00 44-50
కందులు చిన్నవి	36-00 40-00
మినుములు	56-00 60-00
సెనగలు	45.50 47-50
పెసలు	53-00 60-00
పులవలు	86-00 87-00
బెల్లం	24-00 48-00
మిరపకాయలు	90-00 140-00
చింతపండు	75-00 100-00
పుల్లిగడ్డ	18 0 19-00
యెల్లిగడ్డ	50-00 80-00
తెల్ల నువ్వులు	130-00 148-00
ఆముదాలు	63-50 67-00
దనియాలు	84 00 92-00
కుసుమలు	50-00 55.00
యిలాతిపల్కు పెద్దది	116-00 120-00
యిలాతిపల్కు సం॥1కి	82-00 90-50
గోధుమలు	55-00 61 00
లతి గోధుమలు	48-00 53-00
గింజలు	33-00 37-50
పు	58.00 6 -00
చిన్నది	52-00 54-00
	50-00 56-00
పెస	75-00 77-00
పల్కు	74-00 77-00
కల్నిపిక్కలో	21-62 21-75
అనుములు	26-50 26-75
ఈ ప్ర	84-00 41-50

ధరలు ప్రా[illegible] రోజు అయిన కులుపపవచ్చు గిట్టిన సరుకు లోవచ్చును.

లేఖావళి

మాసాన్‌పల్లి గ్రామ రైతుల దుస్థితి

ఆర్యా!

మా మాసాన్‌పల్లి గ్రామము నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకాలోనిది. పూర్వము యేనాడో మా గ్రామ ప్రజల జీవనార్థము ఒక చెరువును నిర్మించి యుండిరి. కాని సుమారు 50, 60 సం॥ క్రితమే మధ్యలో గండ్లుపడి తద్వారా చిన్నపాటి యేరుగా తయ్యారై, గంగాపురము, నూనెగూడెము, గుండాల గ్రామాదుల గుండా ప్రవహించడము సర్వజన విదితమే. తర్వాత అప్పటిప్రభుత్వమువారు ప్రజల తాత్కాలిక సౌకర్యార్థము తెగిపోగా మిగిలిన కట్టకు అడ్డముగా ఒక చిన్న కట్టను నిర్మించి కొద్దిపాటి నీరు నిలచు నట్లొనర్చిరి. యిప్పటివరకు ప్రజలు యేటికి అడ్డముగా కట్టలుకట్టి ఆ చిన్నపాటి "నీటి బొంద"లో నీరునుప్రోగుచేసుకొనుచు ప్రాణములను మాత్రము పోకుండా నిలుపు కొనగలిగారు. కాని ఒకవైపు ఆ నీటి బొందలో "నీరును నిలువ నియ్యము" అను శపథమును నిర్విరామముగా కొనసాగిస్తోన్న "చేతెలు బోయిన తూముల"కు అనేక గండ్లు, బుంగలతో అత్యవసరాలము వెళ్ళబోస్తున్న అడ్డగట్టు "అగ్నిలో వాజ్యము బోసినట్లయి" మా గ్రామ ప్రజల జీవితములను విషాద పూరిత మొనర్చుచున్నది. రైతులు తమ అత్యధిక వ్యవధిని వైగండ్లు, బుంగలను పరిఘటించుటలోనే వెచ్చించినను చివరకు వారి శ్రమయంతయు నిష్ఫలముగా ఈ "గండ్ల బుంగల మహాదేవి" యేరులో లీనమగుచు "గోటిమీది ప్రతుకులు" గా ప్రతుకు సామాన్య రైతు కుటుంబములు రంపపు కోతయై, వారి ప్రతుకులను విషాద వాహినీ ప్రవాహములో విసరి వైచుచున్నది. దాదాపు యీ 10, 20 సంవత్సరముల నుండి మరమ్మతు "ఇదిగో వచ్చునేమో! అదిగో వచ్చునేమో!!" యని కొండంత యాశచే రైతులు యెన్నో వినతి పత్రములను సమర్పించుచూ చివరకు నిరాశను బొందుచున్నారు. ప్రభుత్వము యీ అంశాలను గమనించక పోవటం విచారకరం. యిప్పటికైనను యీ సరియైన నీటి వసరులు లేక చచ్చు మా గ్రామ బీద రైతులపై దయదలంచి చెరువును మరమ్మతు చేయించి "నిరాహార విశాలి"ని నిర్మూలము గావిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు
మాసాన్‌పల్లి వై. రాంరెడ్డి
12-6-1961.

—

మహాకవి గురజాడ జయంతి

జరుపాలని ప్రజలకు ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 12

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ఈ నెల 8 నుండి ఇక్కడ జరుగుతున్న కీర్తిశేషులు మహాకవి గురజాడ అప్పారావు జయంతిని జరుపవలసినదిగా రాష్ట్ర ప్రజలను ప్రభుత్వాన్ని కోరతీర్మానించినది. ఈ జయంత్యుత్సవాల సందర్భంగా మహాకవి స్మారక పోస్టల్ స్టాంపులప్రచురించుమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుటకు గూడా నిర్ణయింపబడినది.

—

శ్రీ ఎస్. ఎం. నాయక్

లండన్, జూన్ 12

పూనా విశ్వవిద్యాలయం పట్టభద్రుడు శ్రీ ఎస్. ఎం. నాయక్ కాంబోర్‌ను (కారన్‌వాల్) "గనుల" శిక్షణా కేంద్రంలో గనుల తవ్వకము తదితర అంశములలో శిక్షణ పొందుతున్నారు. శ్రీ నాయక్ 1958 లో బ్రిటన్‌కు వెళ్లారు, జియోకెమిస్ట్రీలో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

ఆదయ్య స్మారకోన్నత పాఠశాల నిర్వాహకవర్గం

ఉపాధ్యాయులకు మళ్లీ జీతాలు యివ్వడంలేదని శ్రీ వి. పి. రాఘవాచార్యుల ప్రకటన

హైదరాబాదు, జూన్ 12

శాసనమండలి సభ్యులు శ్రీ వి పి. రాఘవాచార్యు లిచ్చిగురు పత్రికాప్రకటన గావించుచున్నారు:

"ఆదయ్య స్మారకోన్నత పాఠశాల, (సికింద్రాబాదు) ఉపాధ్యాయులకు ఏప్రిల్, మే నెలల జీతాలు నేటివరకు చెల్లించకపోవడం మిక్కిలి విచారకరం. 2, 3 మాసాల క్రితం ఈ ఉపాధ్యాయుల కిట్టి దుస్థితి కలిగి యుండినది. ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు ఏప్రిల్ ఆఖరు నాటముల్లో చెల్లించబడినవి. అప్పుడే, పత్రికా ముఖంగాను, లేఖలద్వారాను జీతాలు చెల్లించడంలో మళ్ళీ ఆలస్యం జరుగకుండా చూడవలసిందని ప్రభుత్వాన్ని నేను కోరి ఉన్నాను. వీరి జీతాలు చెల్లించడంలో ఆలస్యం బుద్ధిపూర్వకముగా జరిగిందని అనుమానం వ్యక్తం చేస్తూ విచారణ జరిపించవలసిందని కూడా కోరాను. మే నెలాఖరులో సాంఘిక సంక్షేమ శాఖా కార్యదర్శి గారికి మళ్ళీ జ్ఞాపకంచేస్తూ ఒక లేఖ వ్రాశాను. ప్రతి యేటా సాంఘిక సంక్షేమ శాఖవారు ఈ పాఠశాల కిచ్చే 60 వేల గ్రాంటు విడుదల చేయడములో ఆలస్యంజరుగకుండా చూడవలసిందనీ జరిగినట్లయితే పాఠశాల నిధుల నుండి ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయించవలసిందని వ్రాతలేఖలో నేను కోరాను. కాని ఏప్రిల్, మే నెలల జీతాలు నేటివరకు చెల్లించకపోవడం ఎంతైనా శోచనీయం. ఈ జీతాలు చెల్లించడములో బుద్ధిపూర్వకంగా ఆలస్యం జరుగుతున్నదనే నా అనుమానం ఇప్పుడు ధ్రువపడినది. లేని యెడల మళ్ళీ రెండు నెలలు దాటిన తర్వాత కూడా జీతాలు చెల్లించబడక పోవడానికి కారణాంతరాలు నేనూహించజాలను. ముఖ్యంగా రెండు నెలల క్రితమే నేను ప్రభుత్వాన్ని హెచ్చరిక చేసియుండిన పరిస్థితులలో ఆలస్యమైనదంటే క్రింది కార్యాలయాలలో విద్యాశాఖలోనో లేక సాంఘిక సంక్షేమ శాఖలోనో ఎక్కడో ఒకచోట ప్రభుత్వ ఉత్తర్వులను కూడా బుద్ధిపూర్వకంగా నిర్లక్ష్యంచేసి ఉండాలి. లేదా ప్రభుత్వ గ్రాంటు విడుదల చేయించుకోవడంలోను, విడుదల కాని పక్షంలో పాఠశాల నిధుల నుండి జీతాలు చెల్లించాలి అను విషయంలోను, బుద్ధిపూర్వకంగా అశ్రద్ధ జరిగి ఉండాలి కావున ప్రభుత్వం విద్యా, సాంఘిక సంక్షేమ శాఖల యందు ఈ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో ఎందుకాలస్యం జరుగుతున్నదో సమగ్రమైన విచారణ జరిపించవలెననీ, ఈ లోగా ఏప్రిల్, మే నెల జీతాలు వెంటనే చెల్లింపించాలని నేను కోరుతున్నాను."

—

మల్లేపల్లిలో సామూహిక ప్రార్థనలు

హైదరాబాదు, జూన్ 12

గాంధీ స్మారకనిధి ఆధ్వర్యమున మల్లేపల్లి గోకుల నగరంలో సామూహిక ప్రార్థన సభ నిన్న ఉదయము 6-30 ని. లకు జరుపబడినది. భజన రామ్‌ధున్ అనంతరము ఆంధ్రశాఖ సంచాలకులు శ్రీరామానంద్‌జీ ఇంట నగరముల తత్వ ప్రచారకులు శ్రీ వి. యస్. బాలసుందరం, వరంగల్, తత్వప్రచారకులు శ్రీ వి. వి. యం. ప్రసాదరావు, వార్డు కౌన్సిలర్ శ్రీ ఎం బాబూరావు మండల కాంగ్రెసు కమిటీసభ్యులు శ్రీప హెన్ మల్లయ్య శ్రీ గంగారాంజీ. గాంధీజీ యొక్క జీవిత తత్వముగురించి ఉపన్యసించిరి.

ఇట్టిదే మరొకసభ, లక్ష్మీనగరంలో జూన్ 16న జరుపుటకు నిర్ణయమైనది.

గాంధీజీ యొక్క జీవితమట్టములను చిత్రించు చలనచిత్రము బజారుఘాట్ మైదానములో జూన్ 20న సా॥ గం. 6-30 ని. లకు పౌరులకొరకు ప్రదర్శింప బడనున్నట్లు తెలిసింది.

అదేవిధముగా గాంధీజీ తత్వప్రచారముకొరకు జూన్ 22న గోకుల నగరములో చలనచిత్ర ప్రదర్శనము ఏర్పాటుచేయబడినది.

—

ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగుల సంఘ సమావేశం

హైదరాబాద్, జూన్ 12

అఖిల ఆంధ్రప్రదేశ్ 4 వ తరగతి ప్రభుత్వోద్యోగుల సంఘము నిన్న సమావేశమై రాష్ట్ర ప్రభుత్వము జాయింట్ స్టాఫ్ కౌన్సిళ్ళను ఏర్పాటు చేయాలని తీసుకొన్న నిర్ణయానికి తన హర్షాన్ని తెలుపుతూ దానిలో యీ సంస్థకు సరియైన ప్రాతినిధ్యము లేకుండా చేసినందుకు విచారాన్ని ప్రకటించింది. కౌన్సిల్‌లో యీ సంస్థకు చెందిన 4 గురు ప్రతినిధులకైనా స్థానము కల్పించవలసిందని ప్రభుత్వాన్ని అర్థించింది.

నగర పోలీసుశాఖకు ఇంటర్ టెలిఫోన్ బ్రాడ్‌కాస్టింగ్ పరికరాలు

రు-2 లక్షల ఖర్చుతో

హైదరాబాదు, జూన్ 12

హైదరాబాదునగర పోలీసుశాఖకు త్వరలో సుమారు రు.2లక్షల ఖర్చులో ఆంతరంగిక టెలిఫోన్, బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాలు కల్పించబడతాయి.

ఇప్పటికే పోలీసు యిన్స్పెక్టర్ జనరల్ కార్యాలయంతోను జిల్లా ముఖ్యపట్నాలలోని పోలీస్ శాఖలకు హైదరాబాదు నగరంలోని పోలీసు కార్యాలయానికి ఇంటర్ టెలిఫోన్ లింకులు కల్పించబడ్డాయి ఈ పథకం అమలుచేయటవల్ల పబ్లిక్ టెలిఫోన్‌లకు అంతరాయమేదీ యేర్పడదు. వీటిని వినియోగించుటకు వీలులేదు. దీనికొరకు 50 ప్రత్యేక లైన్‌లు వేయటం జరిగింది.

ఈ యేర్పాటుచేయటవల్ల పోలీస్ కార్యాలయంనుంచి వచ్చే సమాచారం యేకకాలంలో అన్నిచోట్లకు అందటానికి వీలేర్పడుతుంది.

—...

మోమిన్‌పేట సమితి

ఉపాధ్యక్షులుగ శ్రీ పి. హన్మంత రెడ్డి ఎన్నిక

మోమిన్‌పేట, జూన్ 12

పంచాయతీ సమితి మోమిన్‌పేట తాలూకా వికారాబాదు పాతగ్రామ పంచాయతీల ఎన్నికల తదుపరి శ్రీ పి. హనుమంతరెడ్డి, బంట్వారంగ్రామ సర్పంచ్‌గారు, తిరిగి రెండవ సారి పక్షగిర్వముగా మోమిన్‌పేట సమితి ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

.....

బందరులో శీతలపానీయ కేంద్రం

బందర్, జూన్ 12

8వతేదిరాత్రి బందరు పట్టాభి మార్కెట్టు హనుమంతరావు జాతీయ మధ్యభాగములో రోటరీ క్లబ్ వారిచే వాలుగువేల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన శీతల పానీయ కేంద్రము ప్రారంభించబడినది. దీనికయి మునిసిపాల్టీవారుగూడ వెయ్యిరూపాయలు వెచ్చించి తగు ఏర్పాటులు చేశారు. ఆ రాత్రిజరిగిన మీటింగులో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అద్దాని ప్రారంభోత్సవం చేస్తూ రోటరీ క్లబ్ వారి పరోపకార కార్యక్రమాన్ని ప్రశంసించారు. (స్వ.వి)

...—

జూన్ 16 న బ్రిటిష్ రాణితో భారత ప్రధాన న్యాయమూర్తి భేటి

లండన్, జూన్ 12

జూన్ 16 వ తేదిన అస్కాట్‌లో బ్రిటిష్ రాణిని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి సి సిన్హా సందర్శిస్తారు. బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డు మాక్మిలన్‌ను జూన్ 19 వ తేదిన అడ్మిరాలిటీ భవనములో భారత ప్రధాన న్యాయమూర్తి కలుసుకుంటారు.

—

మానుకోట తాలూకా పంచాయతీ అధ్యక్షుల సమావేశం

మానుకోట, జూన్ 12

మానుకోట తాలూకాలోని పంచాయతీ బోర్డుల అధ్యక్షుల ప్రత్యేక సమావేశము యీ నెల 6 న జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ పురుషోత్తమరావు అధ్యక్షతన యిక్కడ జరిగింది. సమావేశములో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంఘమునకు తాలూకాలోని పంచాయతీల తరపున ప్రతినిధిని సూచించుటకై జరిపిన ఎన్నికలో సోమారం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెంకట్రామారెడ్డి యెన్నికైనారు. సమావేశానికి హాజరైన 107 పంచాయతీల అధ్యక్షులలో 11 మంది యీ కార్యక్రమములో పాల్గొనకుండా వారౌటు చేశారని తెలుస్తున్నది.

—

దక్షిణ ఇరాన్‌లో భూకంపం

బహరాన్, జూన్ 12

దక్షిణ ఇరాన్‌లో లార్ పట్టణం భూకంపానికి గురయి తొమ్మిదిమంది చనిపోయారు. పలువురు గాయపడినారు.

—

ఢిల్లీకి రాష్ట్రపతి ప్రయాణం

పశ్చిమర్తి, జూన్ 12

గడచిన రెండు వారాల నుండి ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నిన్నమధ్యాహ్నం ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్లిపోయారు.

భారత కర్షక నాయకులు

అమెరికన్ కర్షక కుటుంబాలతో గడపడానికి ప్రయాణము

వాషింగ్‌టన్, జూన్ 12

ప్రస్తుతము అమెరికాలో పర్యటిస్తున్న భారతీయ కృషిక్ సమాజ్ (ఫార్మర్స్ ఫోరం) నాయకులు అమెరికా మధ్య పశ్చిమ రాష్ట్రము "ఇండియానా"లో వారము రోజుల పాటు కర్షకుల గృహాలలో గడపటానికి ఇక్కడ నుంచి బయలు దేరి పోయారు.

ఈ భారతీయ కర్షకులు గత వారం రోజులుగా వాషింగ్‌టన్‌లో ఉండి అమెరికాను గురించి, అమెరికన్ కర్షక సంస్థల గురించి స్థూలముగా తెలుసుకొన్నారు. ఇంకా రాజధానిలో ఉండగా వీరు అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి ఆర్విల్ ఫ్రీమన్, విదేశాంగ శాఖ అండర్ సెక్రెటరీ చెస్టర్ బౌల్స్ తదితర అమెరికన్, భారతీయ ప్రముఖులను కలుసుకొన్నారు.

ఈ బృందములోని ఒకరు ఫార్మర్స్ ఫోరం మహిళా విభాగము అధ్యక్షురాలు అయిన శ్రీమతి రంగాచారి రాజ్యలక్ష్మి తన తల్లికి హఠాత్తుగా జబ్బు చేసిన కారణముగా ఇక్కడి నుంచే స్వదేశానికి తిరుగు ప్రయాణం చేయవలసి వచ్చింది. ఈ పదకొండు మంది కర్షక ప్రముఖులలో శ్రీమతి రాజకుమారి శర్మ, ఆమె భర్తా ఫార్మర్స్ ఫోరం సెక్రెటరీ శ్రీ. కె. డి. శర్మ ఉన్నారు.

వీరు ఇండియానాకు వెళ్ళిన తర్వాత ఇండియానా పోలీసులోని స్టేటుఫారం బ్యూరో, వీరి గౌరవార్థము విందు చేస్తుంది. తర్వాత ఈ భారతీయ కర్షక నాయకులు ఈ రాష్ట్రము దక్షిణాది గ్రామీణ ప్రాంతాలలో తమ తమ ఆతిథేయ కర్షక కుటుంబాలతో గడుపుతారు. ఈ ప్రాంతములో ముఖ్యమైన పంటలు: పొగాకు, మొక్కజొన్న, పండ్లతోటలు, కూరగాయతోటలు. కూరగాయలలో స్ట్రాబెర్రి. (తుప్పపండు) ఇక్కడ ప్రసిద్ధి.

స్థానికముగా ఉన్న కర్షక ప్రముఖులు వీరికి ఆతిథేయులుగా ఉంటారు. వీరు తమ భారతీయ ఆతిథులకు అక్కడ జరిగే వివిధ సామాజిక కార్యక్రమాలతో పరిచయము చేస్తారు. మంగళవారము వారు అక్కడ జరిగే స్టేట్ ఫారం బ్యూరో సహకార సంఘము ప్రత్యేక సమావేశములో భారతీయ కర్షకులు పాల్గొంటారు.

ఇండియానా పర్యటన ముగిసిన తర్వాత భారత కర్షకులు జూన్ 16న మిషిగన్ రాష్ట్రానికి బయలుదేరి పోతారు. పండ్లతోటలకు, పండ్ల వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన ఆప్రాంత కర్షక కుటుంబాలతో వీరు కొన్నాళ్ళు గడుపుతారు.

భారత కర్షకుల ఈ పర్యటన ఆగస్టు మాసాంతానికి పూర్తవుతుంది. ఈ పర్యటనలో వీరికి అమెరికా వివిధ వ్యవసాయ ప్రాంతాలలోని కర్షక కుటుంబాలతో గడపటానికి జాతీయ, రాష్ట్రీయ, స్థానిక వ్యవసాయి సంస్థల కార్యకలాపాల పరిశీలనకు అవకాశం లభిస్తుంది.

భారత కృషిక్ సమాజ్ సహకారముతో అమెరికన్ కర్షక సంస్థలు ఏర్పాటు చేసిన అయిదేళ్ళ కర్షక వినిమయ కార్యక్రమము పరంగా ఈ మూడు మాసాల భారత కర్షకుల పర్యటన జరుగుతున్నది.

ఈ కార్యక్రమం క్రింద 1960 అక్టోబరులో 12 మంది గల అమెరికన్ కర్షక బృందము, మూడు మాసాలు ఇండియాలో పర్యటించింది.

ఇంకా ఈ సంవత్సరారంభములో 17 మంది అమెరికన్ కర్షక నాయకులు ఆరు వారాల పాటు భారత దేశములో పర్యటించారు. ఈ కార్యక్రమము క్రింద అమెరికా పర్యటిస్తున్న తొలి భారతీయ కర్షక బృందం ఇదే.

—

మానుకోట రైల్వే యార్డులో ముడిఇనుము గుట్టలు

వాగన్‌ల కొరతవల్ల

మానుకోట, జూన్ 12

రైల్వేవాగన్‌ల కొరత కారణంగా కాకినాడ, విశాఖపట్నం రేవు ప్రాంతాలకు చేరవలసిన ముడి యినుము 50 వేల టన్నులకుపైగా యిక్కడి రైల్వే యార్డులోను, గుండ్రాతి మడుగువద్దను గుట్టలు గుట్టలుగా పడి వున్నది. ఈ సరుకు పైరెండు రేవుల నుంచి జపాన్‌కు స్టీమర్లపై ఎగుమతి చేయవలసి యున్నదని తెలుస్తున్నది.

రవాణా కాకుండా మానుకోటలో నిలబడిపోయిన లక్షటన్నుల ముడి యినుమును గుండ్రాతి మడుగులో వున్న మరో లక్ష టన్నుల సరుకును యీ యేడాదిలో తరలించే విషయములో భారత ప్రభుత్వ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు రైల్వే అధికారులు వాగన్‌ల సరఫరాగురించి వాగ్దానం చేశారని తెలుస్తున్నది.



గృహనిర్మాణములో ఇంటిలోని నేలకు ప్లాస్టిక్ పదార్థాలు, పైకప్పునకు గాజు పదార్థాలు, ఇన్సులేటింగ్ పనికి పోలిస్టిరీన్ వుపయోగిస్తున్నారు ఈకొత్త వస్తువుల నిర్మాణ పరిశ్రమకు సన్నయిచేసే కర్మాగారాలలో ప్రాగ్‌లోని ప్లాస్టిమాట్ ఫ్యాక్టరీ కూడా ఒకటి. అక్కడే యీచిత్రము తీయబడింది.

వేలం నోటీసు

పచ్చిక/గడ్డికోయు హక్కులు
హాకిమ్‌పేట ఫర్‌ఫిల్ మధ్య [illegible] ను
[illegible] పుష్టి సుమారు 2800 ఎకరముల పచ్చిక భూముల్లోను 1-7-1961 నుండి 31-3-1962 వరకు పచ్చిక/గడ్డి కోయు హక్కు హెడ్‌క్వార్టర్స్ ఫర్ ఫోర్స్, హాకింపేట యందు 21-6-1961 బుధవారం ఉ॥ 10-30 గం॥ బహిరంగ వేలము ద్వారా యివ్వబడును.

వేలం షరతులు, షరతులు, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కార్యాలయము హైదరాబాద్ ఫర్‌ఫోర్స్ స్టేషన్ లేక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఫర్‌ఫోర్స్, హాకింపేట కార్యాలయములలో పనివేళలయందు లభించును.

(ఎస్. బ్లు, బాబ్)
గ్రూప్ కాప్టెన్, కమాండింగ్
ఫర్‌ఫోర్స్ స్టేషన్; హైదరాబాద్
8-1961.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాతకవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరు గోవిందాచార్య విరచిత "గోవిందరామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు సుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 137 పేజీలు) } 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. [illegible]

భవాని భట్టాచార్య విరచి.

(3) సోమెనీ హంగర్సు - నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగు వాళ్ళన్నిగోధుమలు
సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) } రూ. 2-00
నివేదన

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

గోవాపట్ల పోర్చుగీస్ విధానం

ఆక్షేపణ తెలుపవలసినదిగా భారత ప్రభుత్వం కోరబడగలదు

బొంబాయి, జూన్ 12

గోవన్ జాతీయ యూనియన్ యొక్క నలుగురు సభ్యుల ప్రతినిధి వర్గము యూనియన్ అధ్యక్షులు కె. ఎమ్. డిసోజా నాయకత్వములో త్వరలో ఢిల్లీ వెళ్ళగలదని అక్కడ కాంగ్రెసు మరియు ప్రభుత్వ నాయకుల కలసి ఐక్యరాజ్యసమితిలోని భారత ప్రతినిధి వర్గానికి గోవన్ జాతీయులను పోర్చుగీస్ ప్రభుత్వం అణుస్తున్నందుకు ఆక్షేపణ తెలుపవలసినదిగా కోరగలదని తెలుస్తున్నది.

నేటి నుండి 15 తేదీ వరకు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీ
పి. వి. ఎమ్. వారి
సంఘం
తా: అంజలి, వైజయంతిమాల, ఎన్. టి. రామారావు.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

13 వ సంయుక్త వారం!
జెమినీ వారి
ఘుంఘట్
(హిందీ)
తా: వీనారాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, అగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.
బసంత్ - హైదరాబాద్
(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)
ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

విజయవంతమైన 45 వ వారం!
భారతాధ్యక్షుని బహుమతి పొందిన ఉత్తమ హిందీ చిత్రం
నూతనముగా 3,000 అడుగుల వార్తా ఫిలిమ్ చూపబడుచున్నది.
"ఏ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"
కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైదరాబాదు.
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥
(Balar) —జెమినీ విడుదల

4 వ సంయుక్త వారం

గీతా పిక్చర్స్ వారి:

ఋష్య శృంగ

తా: రాజసులోచన, హార్నాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య, కాంతారావు.

ప్రభాత్ చిత్రా
హైదరాబాద్. సికింద్రాబాద్

లక్ష్మి వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30.

శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల

పనిబడలికను పోగొట్టే పరికరం

లండన్, జూన్ 12

గదులలో కూర్చొని పనిచేసేవారికి విసుగూ, బడలికా, మందకొడితనం పోగొట్టే పరికరం ఇటీవల బ్రిటనులో వాడుకలోకివచ్చినది. రావని మలినముల వల్ల సాధారణంగా బడలిక, తలనొప్పి వస్తుంటవి. గదులలో గాలిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుతూంటే తలనొప్పివంటి బడలికలు దానిని పరిశోధనలవల్ల తెలిసినది. ఈ యంత్రం టేబుల్ రేడియో అంత ప్రమాణంలో ఉంటుంది. గదిలోని గాలిని ఎప్పుడూ శుభ్రం చేస్తుంటుంది. ఒక్కొక్క యంత్రం 4,000 ఘ. అడుగుల గాలిని శుభ్రంచేస్తూంటుంది. ఇండ్లలోనూ, కార్యాలయాలలోనూ, కార్ఖానాలలోనూ సులభంగా పనిచేయించవచ్చు. పొడవు 14 అంగుళాలు; వెడల్పు 6 అంగుళాలు. ఎత్తు 79/4 అంగుళాలు బరువు 5 పౌండ్లకంటే కొంచెం తక్కువే.

కేంద్ర ప్రభుత్వపు కొత్త గిడ్డంగులు

మానుకోట, జూన్ 12

విజయవాడ సమీపంలోని కృష్ణా కెనాల్, తాడేపల్లి గూడెములందు కేంద్ర ప్రభుత్వానికి చెందిన కొత్త గిడ్డంగులకు కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖ డిప్యూటీ డైరెక్టరు (హైద్రాబాదు) త్వరలో ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది.

ఖమ్మంజిల్లాపార్లమెంట్ స్థానం

అభ్యర్థిత్వానికై ఏగురి దరఖాస్తులు: ప్రస్తుత కార్యదర్శులకై డిసిసి సిఫారసు

(స్వ. వి.)

ఖమ్మం, జూన్ 12

ఖమ్మంజిల్లా పార్లమెంట్ స్థానానికి ప్రస్తుతం జిల్లాకాంగ్రెస్ కార్యదర్శులుగా వ్యవహరిస్తున్న శ్రీయుతులు హీరాలాల్ మోరియా, తోట కూర వెంకటప్పయ్యలను ఎన్నికల సంఘానికి సూచిస్తూ, జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

సమావేశానికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కాంగ్రెస్ పర్యవేక్షకులు శ్రీయుతులు కె.వి.జనార్దన రెడ్డి, ప్రకాశరెడ్డి ప్రత్యేకాహ్వానితులుగా పాల్గొన్నారు.

ఈస్థానానికి మొత్తం అయిదుగురు అభ్యర్థులు దరఖాస్తులుపెట్టుకున్నారు. ఈఐదుగురు అభ్యర్థులు: శ్రీయుతులు హీరాలాల్ మోరియా, తోటకూర వెంకటప్పయ్య, పొట్లూరి సుందరం, కనపర్తి సత్యనారాయణరావు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ.

శ్రీయుతులు హీరాలాల్ మోరియా, తోటకూర వెంకటప్పయ్య అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా సూచిస్తూ ఏర్పాటుచేసిన ఖమ్మంజిల్లా మండల కాంగ్రెస్ సంఘఅధ్యక్షకార్యదర్శులు జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలో 42 సంతకాలుగల విజ్ఞప్తిపత్రాన్నొకదానిని సమావేశసభ్యులు పర్యవేక్షకులకు సమర్పించారు. ఇందులో సుమారు 82 మండలకాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు సంతకాలుచేశారు.

జిల్లాలో కాంగ్రెస్సంస్థ సర్వతోముఖమైన అభివృద్ధి నిర్మాణ కార్యక్రమ నిర్వహణలదృష్ట్యా తాము ఈ ఏకగ్రీవసూచనను అందజేస్తున్నామనీ అర్హతలదృష్ట్యా జిల్లాలో కాంగ్రెస్ ఉద్యమాలవల్ల కార్యక్రమాలవల్ల నిస్వార్థమైన ప్రజాప్రాతినిధ్యం వహిస్తూన్న అభ్యర్థులనే తాము సూచిస్తున్నామనీ తమవిజ్ఞప్తిలో సభ్యులు పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ సిద్ధారెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇంతవరకు ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో సమైక్యంగా ఉత్సాహంతో సంస్థ సర్వతోముఖాభివృద్ధికి ప్రశస్తమైన కృషిచేశారనీ ఎన్ని క్లిష్టసమస్యలలోనైనా సరైననిర్ణయం గైకొని పురోగమించారనీ ఈవిషయంలో దృఢమైన ఏకనిర్ణయంతో వుండి జిల్లా ఐక్యతను కాపాడతారని విశ్వసిస్తున్నామన్నారు.

శ్రీజనార్దనరెడ్డి (ఎం.ఎల్.ఏ.) సభ్యులు ఏకనిర్ణయంపట్ల తమ సంతోషాన్ని ప్రకటిస్తూ ఒక్కపేరు ఇవ్వజాలకున్నా సభ్యుల సూచనను ఎన్నికల సంఘం సానుభూతితో పరిశీలించి అభ్యర్థి నిర్ణయం జరపగలదని తాము వాంఛిస్తున్నామని తెలియజేశారు.

జోర్డాన్‌లో 40 వేల మంది క్షయరోగులు

అమ్మాన్, జూన్ 12

దేశం లో 40 వేల మంది క్షయరోగులున్నారని అంచనా వేయబడిందని వారి పూర్తి వైద్య సహాయం చేయవలసిన అవసరమేర్పడిందని జోర్డాన్ దేశ ఆరోగ్యశాఖా మంత్రి వెల్లడించారు. క్షయరోగ నిరోధ పథకం అమలుపర్చని పక్షంలో యీ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశమున్నదని. దీనిని సమూలంగా 10 యేండ్లలో నిర్మూలించుటకు దీర్ఘకాల ప్రణాళిక రూపొందించబడిందనీ దీని క్రింద 20 లక్షల దీనారాలను వెచ్చించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

మత్తుపదార్థాలపై అదనపు పన్నులు

ఆల్కహాల్ లాంటి మత్తు పానీయాలు, పొగాకు, చక్కెరలపై అదనపు పన్నులు విధించుటవల్ల వాని ద్వారా జోర్డాన్ ప్రభుత్వమునకు వచ్చే ఆదాయం 4 లక్షల దీనారాలకు పెరిగే అవకాశ మేర్పడింది. ఈ వస్తువులపై పన్నులు పెంచినట్లు గత బుధవారంనాడు ప్రభుత్వం ప్రకటించిందని తెలుస్తున్నది. (నేషన్)

రేవుకార్మికుల సమ్మె నోటీసు ఉపసంహరణ

బొంబాయి, జూన్ 12

బొంబాయి, కలకత్తా, మద్రాస్ల పోర్టు మరియు డాక్ వర్కర్ల యూనియన్లు తాము అందచేసిన సమ్మె నోటీసుల ఉపసంహరించుకున్నాయి.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి రాజబహద్దుర్, ఈ మూడు సంఘాల నాయకులు, బొంబాయి పోర్టుట్రస్టు చీఫ్ యిక్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ల సమావేశములో సమ్మెనోటీసు విరమణకు నిర్ణయించబడినది.

అమెరికా వ్యోమయాత్రికుడు అలాన్ షెపర్డును అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ అభినందిస్తుండగా షెపర్డునకి, అధ్యక్షుడు కెన్నడీ దంపతు హర్షంతో చూస్తున్నారు.

రాష్ట్రంలో ప్రజారోగ్య కార్యకలాపాలు

హైదరాబాదు, జూన్ 12

గత ఏప్రిల్ నెలలో జరిగిన సర్వోదయ సమ్మేళనంలో, ఆరోగ్య విద్యా బ్యూరో ప్రదర్శనశాలను నెలకొల్పినది. సమ్మేళన సందర్భంలో పారిశుద్ధ్యపు ఏర్పాట్లు చేసింది.

బ్యూరోకు చెందిన ఫీల్డు స్టడీ, డెమాన్‌స్ట్రేషన్ యూనిటు, ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల కొరకు షాద్‌నగర్‌లో ఆరోగ్య విద్యలో రెండువారాల శిక్షణకోర్సును ఏర్పాటుచేసింది.

ఈనెలలో హైదరాబాదు పబ్లిక్ గార్డెన్స్‌లోని ఆరోగ్య ప్రదర్శనశాలను 30,498 మంది సందర్శించారు.

పౌష్టిక ఆహారం:- మెదకుజిల్లా పటన్‌చెరువు పంచాయతీ సమితి బ్లాకులోని రెండు నిర్దిష్టత గ్రామాలలో 24 కుటుంబాల విషయంలో ఈ నెలలో ఆహార పౌష్టికాహార పరిశీలనలు జరపబడినాయి. వీటిలో రామచంద్రాపురం గ్రామంలో ఇది విస్తరింపబడిన పౌష్టికాహార పథకం మొదటి అంచె కార్యక్రమంలో చేరినది కాబట్టి 45 మందిని పరీక్షకు ఎన్నికచేయడము కూడా జరిగింది.

వరంగల్ లోని ప్రాంతీయ పౌష్టికాహార ఆరోగ్యాధికారి. భువనగిరి బ్లాకులోని చిమల్ కొండంకూరు గ్రామంలో కొందరు వ్యక్తులను పరిశీలనకు ఎన్నికచేశారు.

ఆదిలాబాదు ప్రాథమిక పాఠశాలల పిల్లల విషయంలో వరంగల్ ప్రాంతీయ పౌష్టికాహార ఆరోగ్యాధికారి ఆహార పరిశీలనజరిపి కొందరికి కొన్నిఆహారపదార్థాలు పంచిపెట్టారు. పిసంగాలద్వారా పౌష్టికాహారంపై ఆరోగ్యవిద్యప్రచారం చేయబడింది.

రాష్ట్ర కేంద్ర పౌష్టికాహార ప్రయోగశాలలలో అవక్వ, పక్వాహార పదార్థాలవిషయంలో పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ నెలలో దిగువపేర్కొన్న ఆహారపదార్థాలు పరిశీలించబడినాయి:-

పండ్లు: 1. పుచ్చకాయ, 2. తర్బూజా, 3. టొమాటో (ఎర్రరకం) 4. టొమాటో (బెంగుళూరు రకం).

ఆకుకూరలు: 1. అమరంథ్ 2. గంగవాయిలకూర, 3. చేమకూర.

క్షయ ఈ మాసంలో 2,29,621 మందికి ప్రారంభ పరిశీలన జరుపబడి, 7,768 మందికి బి. సి. జి. టీకాలు వేయబడినాయి.

రాష్ట్రములో 5 మండలాలలోనూ రెండవదఫా బి. సి. జి. టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతున్నది. ఇది క్రిందటి సంవత్సరం చేపట్టబడినది.

ఏప్రిల్ మాసాంతం నాటికి రాష్ట్రములో 176 గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు 54 పట్టణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు పని చేస్తున్నాయి. ఈనెలలో 19, 186 మందిలో కుటుంబ నియంత్రణ విద్యాప్రచారం జరుపబడి, వివిధ కుటుంబ నియంత్రణ ప్రక్రియలను అవలంబించే విషయంలో 8, 294 మందికి తగు సూచనలివ్వబడినాయి.

మద్రాసు మహిళకు దర్బాన్ కార్పొరేషన్ ఉపకారవేతనము

దర్బాన్, జూన్ 12

శ్రీమతి అనుకను మునియమ్మ మురుగన్ అనేకపండ్ల భారతీయముదు నలి 27 ఏండ్లపాటు యిక్కడ సముద్రతీరంలోని స్నానాల రేవువద్ద కాపలా మనిషిగా పనిచేసి యిటీవల కొలువు నుంచి విరమించుకొన్నది ఈ మెకుటుంబానికి చెందిన సభ్యులు కార్పొరేషన్‌లో పనిచేయటం ప్రారంభించి యిప్పటికి 101 సంవత్సరాలు నిండాయని తెలుస్తున్నది. శ్రీమతి మురుగన్ భర్త 80 ఏండ్లపాటు, ఆమెకుమారుడు జీవితాంతము కార్పొరేషన్ కొలువులో చేరి దానికి సేవచేశారు. ఈమె జన్మస్థలం మద్రాసు చిన్నపిల్లగావున్నప్పటినేటాలీకు వచ్చింది. ఇప్పుడామెకు కార్పొరేషన్ 65 రూపాయలు ఉపకారవేతనము యేర్పాటు చేసింది.

నగర వార్తలు

కార్పొరేషన్ సిబ్బంది కన్‌స్యూమర్ సొసైటీ

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కార్మిక వినియోగదారుల సహకార సంస్థకు యీ నెల 9 న అకౌంట్సు జాయింట్ కమిషనర్ శ్రీ పి. గోపీకిషన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి గులాం అహ్మద్ అధ్యక్షత వహించారు.

ఈ సంస్థద్వారా సిబ్బంది జీతాల నుండి నెలాఖరుకు రాబట్టుకొనే పద్దతిపై వారికి నెలలో అవసరమయ్యే నిత్యావసర సరఫరా చేయటం జరుగుతుందని తెలుస్తున్నది. కార్పొరేషన్ సిబ్బంది సహకార సంస్థను ఆయప్రదముగా నిర్వహించిందనీ యిప్పుడు వినియోగదారుల సహకార సంస్థను ప్రారంభించుట ముదావహమన్నారు. శ్రీ అలీఅక్బర్ వందన సమర్పణ చేశారు.

గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ వర్కర్ల యూనియన్

గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ వర్కర్ల యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం 9వ తేదీ సాయంత్రం జరిగి ఈ దిగువ కార్యవర్గం ఎన్నుకొనబడింది.

అధ్యక్షుడు: జి. సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు: ఎస్ టి.ఎ. రామదాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి: ఎ ఎస్. పీటర్. సంయుక్త కార్యదర్శి; శ్రీమతి బి.రాజమణిదేవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి అబ్రహాం, కోశాధివతి: షేక్ హుస్సేన్, కార్యవర్గసభ్యులు: రపిదుద్దీన్, సి. బోచయ్య చిలకలగూడా లక్ష్మమ్మ,సి. లక్ష్మమ్మ, కరీంఖాన్, అక్కమ్మ.

కాంగ్రెస్ నాయకత్వానికై ఒరిస్సా ప్రజల ఆకాంక్ష

శ్రీ జగజీవనరాం హృదయ ప్రకటన

జబల్పూర్, జూన్ 12

ఒరిస్సాలో కాంగ్రెసు నాయకత్వం తప్ప మరే నాయకత్వ మూ తమకక్కరలేదని ప్రజలు యిప్పటి ఎన్నికల ద్వారా తేల్చారని గతరాత్రి కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరాం ఒరిస్సా ఫలితాలపట్ల తన హర్షం ప్రకటించారు. ఒరిస్సాలోని జమీందార్ల వర్గమైన గణతంత్ర పరిషత్తు ప్రజల్ని ఆకర్షించజాలక పోయిందనీ ప్రజలిప్పుడు చైతన్య వంతులై కాంగ్రెసును బలపరిచారనీ ఆయన అన్నారు.

గత రాత్రి ఆయన ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ స్వతంత్ర పార్టీకి ప్రగతిశీల దృక్పథంలేదన్నారు. కాంగ్రెసుదేశాన్ని ప్రగతిపథంలోనిలిపి అభివృద్ధిని సాధిస్తున్నదని శ్రీ జగజీవనరాం పేర్కొన్నారు.

జాతీయైక్యతకై కృషిచేయాల్సిందిగా శ్రీ జగజీవనరాం ప్రజల్ని కోరారు.

తెయిరోలో విమాన ప్రమాదం

19 మంది మృతి

దిబ్రూగఢ్, జూన్ 12

తయిరో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగబోతూ కె.ఎల్.ఎం. రాయల్ డచ్ విమానం ప్రమాదానికి గురైనందున కనీసం 19 మంది చనిపోయారని అనుమానించబడుతున్నది.

ఈ విమానంలో 29 మంది ప్రయాణికులు 7 గురు వైమానికులు ఉన్నారు. 17 గురు ప్రమాదం నుండి బయటపడ్డారు.

హిందీ శిక్షక్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 12

1961 ఏప్రిల్ లో హైద్రాబాదు హిందీప్రచారసభ నిర్వహించిన హిందీ శిక్షక్ పరీక్షా ఫలితాలు దిగువనీయబడినవి.

థియరీ ద్వితీయశ్రేణి

2 3 5 6 8 9 10 11 13 15
17 18 19 20 21 23 31 32
35 38 40 41 46 47 48 51
54 66 68 73 76 77 125 26
31 50 55 57 58 60 75 77
78 79 80 87

థియరీ తృతీయశ్రేణి

4 7 12 14 16 25 27 28
29 30 33 36 37 43 45 49
50 52 53 55 56 57 58 60
61 62 64 65 72 75 79 83
87 94 98 100 1 3 7 10 13
15 17 19 20 21 28 32 33
34 37 39 41 43 49 53 56
59 61 63 64 67 72 76 81
82 84 85.

ప్రాక్టికల్ ప్రథమశ్రేణి

6 11 18 41 180.

ప్రాక్టికల్ ద్వితీయశ్రేణి

2 3 5 9 13 14 15 19 24
25 36 38 40 46 47 48 50
53 57 62 64 66 70 73 74
75 76 77 178 79.

ప్రాక్టికల్ తృతీయశ్రేణి

4 7 8 10 12 16 17 20
21 23 26 28 29 31 32 33
34 35 37 42 43 44 49 51
52 54 55 56 58 60 61 63
65 67 68 69 72 80 82 83
84 88 93 100 3 4 6 7 8 9
10 11 12 13 14 15 16 17
18 19 21 24 25 26 27 28
31 32 34 36 37 38 39 40
41 42 43 44 45 46 48 50
51 52 53 54 55 56 57 58
59 61 62 63 64 67 69 73
74 75 76 77 81 82 83 84
87 88.

థియరీ గ్రూపు ద్వారా పూర్తి చేసినవారు: 84

ప్రాక్టికల్ గ్రూపు ద్వారా పూర్తి చేసిన వారు: 79 87.

దిగువ ఫలితాలు అపివేయ బడినవి.

1 59 71 89 90 91 95 96
97 102 65 66 71.

గీత కార్మిక సహకార సంస్థలకు అదనపుచెట్లు కేటాయించాలి

ముఖ్యమంత్రికి గీత కార్మిక ప్రతినిధుల అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 12

ఆంధ్ర ప్రదేశ్ గీతకార్మికుల సహకారసంస్థల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, శ్రీయుతులు ఇర్నిలింగం, ఎం. ఎల్.సి.బుచ్చయ్యలు నిన్నరాత్రి ముఖ్యమంత్రిని శ్రీ దామోదరంసంజీవయ్యను కలుసుకొని గీత కార్మికుల సహకార సంస్థలకు వెనుకటిమాదిరిగా వచ్చే సెప్టెంబరులో ఆకురు ఆయ్యే ఈఅబ్కారీ సంవత్సరంలోఅదనముగా కాటిచెట్లను కేటాయించవలసిందనిఅభ్యర్థించారు.అదనపుచెట్లకేటాయింపునిమిత్తం పెట్టుకొన్న దరఖాస్తులు రివెన్యూబోర్డు కార్యాలయంలో పేరుకు పోయి వున్నవనిదినిదృష్ట్యా చెట్ల కేటాయింపువిషయంలో జాప్యం జరుగుచున్నదని వారు ముఖ్యమంత్రికినివేదించారు.ఈరాయబారవర్గ సభ్యులు యీ సందర్భంలో అబ్కారీ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలుసుకొని అదనపుచెట్ల కేటాయింపు సమస్యను ప్రస్తావించారని తెలుస్తున్నది.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి

న్యూఢిల్లీ, జూన్ 12

1961 ఏప్రిల్ 30 తో అఖరైన నాలుగు మాసాలలోనూ ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధికి మొత్తం రూ. 2,20,987.33 లు వసూలయింది. ఇందులో 5 వేల రూ.లు న్యూఢిల్లీలోని ఆంధ్ర వనితామండలి విశాఖముగా యిచ్చింది. సమీక్షా కాలంలో విదేశాలనుంచి యీ నిధికి రూ. 28,120-33 లు వసూలయింది.

విజయవాడ స్టేషనరీ వ్యాపారుల సంఘం

విజయవాడ, జూన్ 12

విజయవాడ పట్టణంలోని స్టేషనరీ అండ్ ఫ్యాన్సీ గుడ్సు వ్యాపారస్తులు ఇటీవల సమావేశమై ది స్టేషనరీ అండ్ ఫ్యాన్సీ గుడ్సుమర్చంట్సుఅసోసియేషన్ స్థాపించుటకునిర్ణయించారు

శ్రీ తేలప్రోలు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

శ్రీ బోయిన అప్పారావు ప్రసంగించారు నూతన సంవత్సరానికి శాకరపర్తి వెంకటరత్న సుబ్బా అధ్యక్షులుగానూ, శ్రీ కె. చంద్ ఉపాధ్యక్షులుగానూ, అన్నంకృష్ణారావు కార్యదర్శి కె. గోకర్ణయ్య సహాయ కార్యదర్శిగానూ మరో నియమించింది. గానూ కార్యవర్గం

సెంట్రల్ రైల్వే నోటీసు

1961 సం॥ జూన్ 15 వ తేదీ నుండి అప్ హౌరా బాంబే మెయిల్, 17 డౌన్ అండ్ 18 అప్ మద్రాసు- ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ మరియు 45 అప్ హౌరా- హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళలు ఈ క్రింద విధముగా మార్చబడును.

17 డౌన్

గం. ని.			
6-40	చేరుట	విజయవాడ	
7-05	విడుచుట	విజయవాడ	
21-55	చేరుట	ఢిల్లీ	

18 అప్

గం. ని.		
	చేరుట	00-45
	విడుచుట	11.00

2 అప్

		గం. ని.
నాగపూర్	చేరుట	5.30
	విడుచుట	6-00
బాంబే వి. టి.	చేరుట	11-00

45 అప్

		గం ని.
విజయవాడ	చేరుట	1-00
	విడుచుట	2-00
హైదరాబాద్	చేరుట	11-30

ఇందుమూలముగా ఈ క్రింద తెలుపబడిన సెక్షనులలో కొన్ని రైళ్ల వేళలలో గూడ కొద్ది మార్పు చేయబడును:-

విజయవాడ - హైదరాబాద్
విజయవాడ - నాగపూర్
నాగపూర్ - ఇటార్సి
ఇటార్సి - ఢిల్లీ

పై సెక్షనులలో రైళ్ల మార్పుల పూర్తి వివరములు ఆయా స్టేషను మాస్టర్ల నుండి పొందగలరు.

వ్యవసాయ దారుడు

ఫలసాయమునకు వింత చెందును



అద్భుతమైన పురోభివృద్ధి.

ఎక్స్-స్టాక్స్ లభించును:

జె, ఎన్. మార్షల్ అండ్ కంపెని.,

హెడ్డాఫీసు: బొంబాయి. ఆఫీసు: బషీర్‌బాగ్-హైద్రాబాద్ ఆం.ప్ర మద్రాసు, ఢిల్లీ, కలకత్తా, రత్‌లామ్. (ఫ్యాక్టరీ: పూనా & రత్‌లామ్)

మరియు

పటాలె కమర్షియల్ కార్పొరేషన్

బషీర్‌బాగ్ - హైద్రాబాద్,

ఫోన్: 2567.

నేడే చూడండి

6 వ సంయుక్త వారం

మహేంద్ర పిక్చర్సు వారి:

కృష్ణ ప్రేమ

కమల్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాద్.

శ్రీనివాస్ వరంగల్.

—శ్రీ ఫిలిమ్స్ విడుదల. నేడు 2 ఆటలు: 6-15, 9-30.

అద్భుత సాహసోపేతగాథా చిత్రము

త్వరలో మీ అభిమాన థియేటర్లలో

మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు జూపిటర్స్

కత్తి పట్టిన రైతు

(తెలుగు)

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎమ్. సరోజ & టి. ఎ. మధురం.

దర్శకత్వం: ఎ. ఎస్: ఎ. స్వామి. సంగీతం: పామర్తి.

—అన్న పూర్ణా విడుదల.

16-6-61 నుండి మ్యాటినీతో ప్రారంభం!

ఇంపైన పాటలు, సొంపైన నృత్యములతో ఒడలు పులకరించు సాహసోపేత గాథ.

శ్రీరామార్ పిలిమిన్ సమర్పించు....

వరదొంగ?

తా: వి. సరోజాదేవి, ఉదయ్‌కుమార్, వీరప్ప, రాజగోపాల్.

దర్శకత్వం: ఎం. ఎ. తిరుముగం. సంగీతం:- కె. వి. మహాదేవన్

ప్రభాత్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

—ఉదయ శ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printed andpublished by NarothamReddy M-of the GolkondaPublicationsLtd at the Golkonda paress Hyderabad A-P-

వేసవి ప్రయాణీకుల రద్దీని తగ్గించుటకు

బొంబాయి నుండి దక్షిణభారతానికి సెంట్రల్ రైల్వే ఏర్పాట్లు

వేసవిప్రయాణీకుల రద్దీని తొలగించుటకై బొంబాయి నుండి దక్షిణభారతానికి సెంట్రల్ రైల్వే ఏర్పాట్లు చేసింది. బొంబాయి వి.టి. మరియు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ వరకు హాలిడే స్పెషల్‌లు నడిపింపబడగలవు. 1961 జూన్ 15, 17, 19, 22, 24, 26, 29 తేదీలలో ఏడు హాలిడే స్పెషల్‌లు బొంబాయి వి. టి. నుండి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు నడుపబడగలవు. ఇవి బొంబాయి వి. టి. లో 10-05 గంటలకు బయలుదేరి మూడవనాడు 9-20 గంటలకు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు చేరుకుంటవి.

తిరుగుప్రయాణంలో ఈ స్పెషల్‌లు కొచ్చిన్ హార్బరు టెర్మినస్ నుండి బొంబాయి వి. టి. కి 1961 జూన్ 17, 19, 21, 24, 26, 28 లలో బయలుదేరుతవి. ఇవి కొచ్చిన్ హార్బర్ [illegible] 10-05 [illegible] బయలుదేరి మూడవనాడు 20-35 గంటలకు [illegible] అధికారి చేరుతవి.

ఈ స్పెషల్ ట్రయిన్లలో కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ వరకు బొంబాయి నుండి సికింద్రాబాద్ ఒలావకోట్ మంగ్లూర్‌లకు ఒక మొదటి తరగతి ఒక మూడవ తరగతి క్యారేజిల చొప్పున పూనా నుండి కొచ్చిన్‌కు ఒక మూడవ తరగతి క్యారేజి చొప్పున ఏర్పాటు చేయబడుతుంది. వీనిలో రిజర్వుచేయబడని సీటితోగూడా పరిమితముగా లభించగలదు.

నాల్గు వందల కిలోమీటర్లు అంతకుపైబడి ప్రయాణము చేయు వారికై ప్రయాణపు తేదీ కాక పది రోజుల ముందుగా సీట్లన బెర్త్‌లను రిజర్వు చేయించుకోవలెను.

మొదటి తరగతికై అప్పర్ క్లాస్ రిజర్వేషన్ ఆఫీసులను మూడవ తరగతిసీటు మరియు స్లీపింగ్ బెర్త్‌లకై సెంటర్ నెం. 18 దను రిజర్వు చేయించుకోవలెను.

ఈ స్పెషల్ ట్రయిన్లకై మెయిలు మరియు ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలుకబడుతవి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ప్రకటన

శాశ్వతాలికంగా ఏర్పరచబడిన జోయిన్‌పల్లి అక్వారియర్‌కై యువకులు ఆరోగ్యవంతులయిన గూర్ఖాలనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. రు. 95 సంఘటిత వేతనము మరియు రు. 8 అలవెన్సు ఉండగలదు. ఆయుధముల ధరించు లైసెన్సును పొందిన్న గూర్ఖాలకు తర్జీహివ్వబడుతుంది.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆక్వారియం సూపరింటెండెంట్ ఆఫీసులో 19 జూన్ నాడుకాని అంతముందు గాని దరఖాస్తులు ఇవ్వవలెను.

ఎమ్. [illegible]నాథమ్ బి. ఎ.
కన్సర్వేటర్ ఎమ్. సి. హెచ్.

మరో రోజుల గొప్ప వేలం

కీ॥ శే॥ నవాబ్ సర్ జంగ్ బహదూర్ చే సేకరించబడిన వస్తువులు జులై 4, 5 ఆది, సోమ, మంగళ, బుధవారములలో [illegible] ప్యాలెస్‌నందు వేలం వేయబడును.

ఎలక్ట్రికల్ గ్లాస్, చాండిలీరులు, పూర్వపు చైనా, ఫ్రెంచి, ఆస్ట్రియన్ వాసెస్, ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, కట్ గ్లాస్, గ్లాస్ వేర్, మరియుమార్బుల్ మరియు కంచు విగ్రహములు. పూర్వపుఇండియన్ ఇ. పి. విగ్రహములు, క్యూరీలు, 5 ఇంగ్లీష్ పియానోలు. ఇంగ్లీష్ ఆర్టీరియు ఇండియన్ ఫర్నిచర్ ప్రత్యేకములైన అనేక రకముల వస్తుసామగ్రి గలదు.

ఈ వస్తువుల పన్నింటిని వివరముగా పేర్కొనుట వీలైన విషయము

జూన్ 30, జులై 1 వ తేదీలు తనిఖీ.

జి. మూసా అండ్ సన్స్,

ప్రత్యేక ప్రభుత్వ పబ్లిక్ ఆక్షనీర్,
దివాన్ దేవిడి, హైద్రాబాద్-2. ఆం. ప్ర.
ఆఫీసు ఫోన్: 6111. రెసిడెన్సీ: 4840.